విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

నూతన సంవత్సర శుభాకాంక్షలు 2025

పాఠకులకు, పాత్రికేయులకు, మార్కెటింగ్ సిబ్బందికి, రిపోర్టర్ సోదరులకు, మిత్రులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశ్వంవాయిస్ తెలుగు దినపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 121 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం | 10 | జనవరి | 2025 | పేజీలు : 12 | వెల : 2/-

ఇండియా కూటమి ఇంకెందుకు?

న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్

ఇప్పుడు ఇండియా కూటమిలో భాగమైన ఓ రాష్ట్ర సీఎం సైతం ఇంకెందుకు కూటమి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో నరేంద్రమోదీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమి సర్కారును కూలదోస్తామంటూ మూడేళ్ల కిందట ఘనంగా మొదలైంది ప్రతిపక్ష కూటమి. అప్పట్లో బిహార్ సీఎం నీతీశ్ కుమార్ చొరవతో ఏర్పడిన ఈ కూటమికి 'ఇండియా' అని

మిగతా 2

వారందరికీ వైకుంఠ దర్శనం

మూడు రోజులు శ్రీవారి కొలువు!

తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శుక్రవారం తెల్లవారు జామున 3 గంటల నుంచి తిరుమల శ్రీవారిని ఉత్తర ద్వారంలో దర్శించుకునే అవకాశం ఏర్పడింది. ఏటికి ఒక్కసారి వచ్చే ఈ పర్వదినం సందర్భంగా వైకుంఠ

మిగతా 2

బందరు బియ్యం కేసు పోలీసులకు పక్కా ఆధారాలు?

మచిలీపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ : మచిలీపట్నంలో రేషన్ బియ్యం మాయం కేసులో పోలీసులకు కీలక ఆధారాలు లభించినట్లు సమాచారం. ఏప్రిల్, మే నెలల్లో అధికారుల ఎన్నికల విధుల్లో ఉండగా, నిందితులు బియ్యాన్ని తరలించినట్లు అనుమానిస్తున్నారు. ఇందుకోసం మినీ వ్యానులను వాడినట్లు చెబుతున్నారు. గోడౌన్ మేనేజర్ మానస్ తేజతోపాటు ఇతర నిందితులు అంతా కలిసి 378.866 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పక్కదారి పట్టించారని పోలీసులు ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. రేషన్ బియ్యం మాయం కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానికి వ్యతిరేకంగా పోలీసులు కీలక ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. గోడౌన్ మేనేజర్ మానస తేజ అకౌంట్ నుంచి పేర్ని నాని అకౌంటుకు

మిగతా 2

రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు

మరో అరెస్టు

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ముసుగులు ధరించి రఘురామ గుండెలపై కూర్చొని దాడి చేసిన ప్రైవేటు వ్యక్తిని అరెస్టు చేశారు. గురువారం నిందితుడిని ఆరు గంటల పాటు ప్రశ్నించారు. అనంతరం అరెస్టు చేసినట్లు ప్రకటించారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుపై దాడి చేసిన ముగ్గురు ముసుగు వ్యక్తుల్లో ఒకరు ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గానికి చెందిన కామేపల్లి తులసిబాబుగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం గుడివాడ టీడీపీలో కీలకంగా పనిచేస్తున్న తులసిబాబు గతంలో సీఐడీ చీఫ్ సునీల్ కుమారుతో సన్నిహితంగా ఉండేవారని పోలీసులు

మిగతా 2

సూపర్ సిక్స్.. మోడీ ఫిక్స్ ?

విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ : విశాఖలో జరిగిన మోడీ సభలో చంద్రబాబు మాట్లాడుతూ అనేక విషయాలు ప్రస్తావించారు. గత అయిదేళ్ల వైసీపీ పాలనలో ఏపీ సర్వనాశనం అయింది అని ఆయన విమర్శించారు. తాము అధికారంలోని వస్తే అభివృద్ధి సంక్షేమం రెండూ జాగ్రత్తగా చేస్తామని ప్రజలు ఓటేశారు అన్నారు. ఆ విధంగానే తమ పాలన సాగుతోందని అన్నారు. అభివృద్ధి విషయంలో ఆరేడు నెలల కాలంలోనే ఎన్నో విజయాలను సాధించామని చెబుతూ వచ్చిన చంద్రబాబు హామీలు కూడా నిలబెట్టుకుంటామని అన్నారు. అదే సమయంలో సూపర్ సిక్స్ హామీలను అమలు చేసే బాధ్యత ఎండీయే దే అని స్పష్టం చేశారు. వేదిక మీద ప్రధాని మోడీ ఉండగానే బాబు ఇంత క్లారిటీగా ఈ విషయం చెప్పారు. దాంతో ఇదే ఇపుడు రాజకీయ చర్చకు కారణం అవుతోంది. ఏపీలో చూస్తే ఖజనాలో నిధులు లేవు. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చడం అంటే బడ్జెట్ లోకి కొత్తాగా మరో లక్ష కోట్లను అదనంగా భారం మోపడమే అవుతుంది. అసలే అప్పులతో ఉన్న ఏపీకి ఇది అసలు భరించలేని భారమని అంటున్నారు దాంతో ఏమి చేయాలి అంటే హామీలను అలా పక్కన పెట్టాలి. అది రాజకీయంగా

మిగతా 2

విశాఖలో జరిగిన మోడీ సభలో చంద్రబాబు మాట్లాడుతూ అనేక విషయాలు ప్రస్తావించారు. సూపర్ సిక్స్ అన్నది ఎన్నికల ముందూ తరువాత కూడా ఒక అతి పెద్ద చర్చగానే ఉంటోంది. సూపర్ సిక్స్ హామీలే టీడీపీ కూటమికి విజయ సోపానాలు అయినాయి. ఆరు నూరు అయినా ఆరు హామీలూ నెరవేరుస్తామని అంటేనే జనాలు టీడీపీ కూటమికి ఓటు వేశారు అన్న విశ్లేషణలోనూ ఎన్నో నిజాలు ఉన్నాయి. అధికారం చేతిలో పడ్డాక టీడీపీ కూటమి వీటిలో ఎన్ని హామీలు నెరవేర్చింది అన్నది కూడా చర్చకు వస్తున్న విషయమే. సామాజిక పెన్షన్ పెంచారు. ఆ హామీ నెరవేరినట్లే. ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఏడాదికి మూడు అన్నారు. అది ఈ గత ఏడాది స్టార్ట్ చేశారు. అయింతే ఇంకా ఇవ్వాల్సినవి ఉన్నాయి. అయితే వాటికి అదిగో ఇదిగో ముహూర్తం అంటూ చెబుతూ వస్తున్నారు. అయితే

లోకేష్‌ని ఇక ఆపేది ఎవరు ?

తన తండ్రి అధిరోహించిన ఆ పీఠం వైపుగా సాగడమే ఆ గమ్యం.

గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్ : నారా లోకేష్. పెద్దగా పరిచయం అవసరం లేని పేరు. తండ్రి దిగ్గజ నాయకుడు జాతీయ స్థాయిలో పేరెన్నికగన్న మహా నేత. లోకేష్ కేరాఫ్ చంద్రబాబు అన్న దాని నుంచి మంత్రిగా లోకేష్ తన రాణింపుతో స్థాయి పెంచుకున్నారు. ఇపుడు ఆయన మరింతగా ఎదుగుతున్నారు. ఆ ఎదుగుదలకు ఒక గమ్యం ఉంది. అదే తన తండ్రి అధిరోహించిన ఆ పీఠం వైపుగా సాగడమే ఆ గమ్యం. అందుకోసం ఒక భారీ లక్ష్యం ఉంది. లోకేష్ లక్ష్యం గురి అయితే తప్పడం లేదు. పైగా జోరందుకుంది. విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ సభలో పవన్ కళ్యాణ్ హైలెట్ అవుతారు అని అంతా అనుకున్నారు. పవన్ కళ్యాణ్ నిండుగా సినీ గ్లామర్ ఉన్న వారు పైగా రాజకీయాల్లో ఉప ముఖ్యమంత్రిగా కీలక స్థానంలో ఉన్న వారు మోడీ మెచ్చిన వారు బాబుకు బాగా నచ్చుతున్న వారు కాబట్టి ఆయనే

కేటీఆర్‌కు ఏసీబీ అధికారుల ప్రశ్నల వర్షం

హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ : ఫార్ములా ఈ –కార్ రేసింగ్ కేసు వ్యవహారంలో ఏసీబీ విచారణకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం హాజరయ్యారు. ఉదయం నందినగర్‌లోని తన నివాసం నుంచి కేటీఆర్ ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. అధికారులు కేటీఆర్ వచ్చిన వెంటనే విచారణను ప్రారంభించారు. తొలుత కేటీఆర్‌ను సాధారణ ప్రశ్నలు అడిగిన అధికారులు ఆ తరువాత కేసుకు సంబంధించిన కీలకమైన ప్రశ్నలను సాధించారు. ఈ విచారణలో ముగ్గురు ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నలు అడుగుతున్నట్లు సమాచారం. ఈ విచారణకు కేటీఆర్ తరపు న్యాయవాది రామచంద్రరావు కూడా హాజరయ్యారు. విచారణ సందర్భంగా పలు అంశాలను చర్చకు తెచ్చిన

మిగతా 2

తిరుపతి ఘటనపై

పవన్ ఆరా!

తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్ : తిరుపతిలో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి జారీ చేసే టోకెన్ల కోసం క్యూలో ఉన్న భక్తుల మధ్య జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆరుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ విషయం ఒక్కసారిగా తీవ్ర కలకలం రేపింది. ఈ సమయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుపతికి చేరుకున్నారు. అవును.. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడం, పదుల సంఖ్యలో భక్తులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుపతి చేరుకున్నారు. ఈ సందర్భంగా... బైరాగిపట్టేడలోని పద్మావతి పార్క్ వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా... తొక్కిసలాట జరిగి శ్రీవారి భక్తులు ప్రాణాలు కోల్పోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో.. ప్రమాదం జరిగిన తీరును

మిగతా 2

జగన్ యూకే టూర్

సీబీఐ, హైకోర్టుల్లో కీలక పరిణామాలు!

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. యునైటెడ్ కింగ్ డమ్ (యూకే) వెళ్లేందుకు హైదరాబాద్ లోని నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్.. పాస్ పోర్టు పొందేందుకు అవసరమైన నిరభ్యంతర పత్రం (ఎన్.ఓ.సీ) పొందేందుకు ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు హైకోర్టులోనూ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో రెండు కోర్టుల్లోనూ జగన్ కు గుడ్ న్యూస్ లు వినిపించాయి! ఈ నెల 11 నుంచి రెండు వారాల పాటూ విదేశీ ప్రయాణానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ వైఎస్ జగన్ హైదరాబాద్ లోని నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ సమయంలో జగన్ పిటిషన్ ను విచారించిన సీబీఐ కోర్టు.. ఈ నెల 11 నుంచి 30 వరకూ ఆయన యూకేలో పర్యటించేందుకు అనుమతులు జారీ చేసింది. తన కుమర్తె గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు

మిగతా 2

'సంధ్య థియేటర్ - తిరుపతి ఘటన'

రోజా సంచలన వ్యాఖ్యలు!

తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్ : తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేని విధంగా... తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కేంద్రాల వద్ద తొక్కిసలాట జరిగి పెనువిషాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందగా.. పదుల సంఖ్యలో భక్తులు గాయపడ్డారు. ఈ ఘటనపై తీవ్ర చర్చ జరుగుతున్న నేపథ్యంలో... బాధితులను పరామర్శించిన హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ... ఈ ఘటన ప్రమాదమా.. లేక, కుట్ర కోణం ఏమైనా ఉందా అనే కోణంలో విచారణ చేస్తున్నామని తెలిపారు. ఎవరి వైఫల్యం ఉందనేది సీసీ కెమెరాల ద్వారా తెలుస్తుందని తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇదే సమయంలో... తిరుపతిలో జరిగిన ఈ పెనువిషాదంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు జిల్లా కలెక్టర్ నివేదిక సమర్పించారు. ఈ నివేధికలో... డీఎస్పీ

మిగతా 2

ఎడిటర్ వాయిస్

వంచన తగునా?

కార్పొరేట్లకు ప్రజాసంపద కట్టబెట్టడమే అభివృద్ధిగా ప్రచారం చేసుకోవడం మినహా, ప్రజల మనోభావాలకు ఏమాత్రం విలువనివ్వని ప్రధాని మోడీ తీరు మరోసారి బట్టబయలైంది. విశాఖలో ఆర్భాటంగా రోడ్‌షో, భారీ బహిరంగ సభ నిర్వహించి% మాటమాత్రంగానైనా విశాఖ ఉక్కు కర్మాగారం గురించి ప్రస్తావించకుండా వెనుదిరగడం దారుణం. ఆంధ్రుల హక్కుగా, ప్రజా ఉద్యమ ఫలంగా సాకారమైన విశాఖ ఉక్కు గొంతు నులిమేందుకు గత పదేళ్ల నుంచి మోడీ సర్కారు చేయని ప్రయత్నమే లేదు! 32 మంది ప్రాణత్యాగంతో పురుడుపోసుకుని% తూర్పుతీరాన ఉన్న అతిపెద్ద ప్రభుత్వరంగ పరిశ్రమగా విశాఖ అభివృద్ధిలో సమున్నత పాత్ర పోషిస్తున్న ఈ సంస్థకు సొంత గనులివ్వకపోగా, ప్లాంట్‌లోని విభాగాలన్నింటినీ నిర్వీర్యం చేస్తుండటం, దశలవారీగా కార్మికులను తొలగిస్తుండటం, సిబ్బందికి సక్రమంగా వేతనాల్వికపోవడం కేంద్రం విద్రోహ చర్యే! భారీసభలో ప్రధాని నోరుమెదపకపోవడం, ఆయన ముందు సిఎం, డిప్యూటీ సిఎం పల్లెత్తు మాట్లాడకపోవడం నమ్మి గెలిపించిన ప్రజలను వంచించడమే.

20 మిలియన్ టన్నుల ఉత్పత్తికి అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ ఉండి, 22 వేల ఎకరాలకుపైగా భూమి ఉన్న విశాఖ ఉక్కు భవితను చిదిమేసేందుకు సిద్ధమైన ఎన్‌డిఎ సర్కారును ఏమనాలి? ప్రధానిని గ్లోబల్ లీడర్ అంటూ కీర్తించిన చంద్రబాబు% ప్రైవేటురంగంలో నక్కపల్లిలో కొత్తగా ఆర్సిలార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కోసం చేసిన వినతులను, ప్రధాని ఆమోదాలనూ గొప్పగా చెప్పుకున్నారే! దానికి ఎటువంటి మౌలిక వసతులు లేని విషయం గుర్తులేదా? మిట్టల్ కోసం పైపులైన్ ద్వారా ఐరన్ ఓర్ సరఫరా చేయాలని కోరగా, ప్రధాని సరేనన్నారని, 'ఇంతకంటే% విశాఖ ప్రజలకు ఏం కావాలి?' అని సభా ముఖంగా ముఖ్యమంత్రి ప్రశ్నించడం ఎంతవరకు సబబు? మిట్టల్ పరిశ్రమ విశాఖ ఉక్కును బలిగోరుతుందని, ఆ ఐరన్‌ఓర్ ఈ ప్రభుత్వరంగ సంస్థకు రావాల్సిందేనని, దీని పరిరక్షణకు నాలుగేళ్లకుపైగా సాగుతున్న ఉద్యమం, ప్రజల మనోభావాలు తెలియనట్టు ప్రధాని, సిఎం వ్యవహరించడం తగునా? నాలుగు నెలలుగా జీతాల్లేక 12 వేల మంది పర్మినెంట్ కార్మికుల కుటుంబాలు విలవిల్లాడుతున్నా కూటమికి పట్టదెందుకు? ప్రత్యేక హోదా సహా రాష్ట్రానికి అన్నింటా శరగోపం పెట్టి, ఉక్కును కార్పొరేట్లకు పందేరం చేస్తున్న ప్రధాని మోడీ పట్ల ఎక్కడ లేని విధేయత చూపుతూ% అఖండ మెజారిటీతో అసెంబ్లీ, పార్లమెంట్లకు పంపిన విశాఖ వాసుల పట్ల చూపే కృతజ్ఞత ఇదేనా? రెండేళ్ల క్రితం ప్రధాని సభలో విశాఖ ఉక్కు అంశాన్ని ప్రస్తావించలేదంటూ అప్పటి సిఎం జగన్ పార్టీని దుమ్మెత్తిపోసిన కూటమి ఇప్పుడు అందుకు భిన్నంగా చేసిందేమిటి? అధికారంలోకి వచ్చిన ఈ ఆరు నెలల్లో ఒక్కసారైనా కేబినెట్‌లో ఈ అంశాన్ని చర్చించారా? నక్కపల్లి వద్ద మిట్టల్ కంపెనీకి ఎంత రాయితీలు, భూమి, విద్యుత్ ఇవ్వాలి? పోర్టు లింకేమిటి? అన్న విషయాలు రెండుసార్లు చర్చించినా% ఒక్కసారి కూడా ఎందుకు విశాఖ ప్లాంట్ గురించి చర్చించలేదని నిలదీయడానికి% ప్రశ్నించడానికే పార్టీ పెట్టానన్న జనసేన అధినేత నోరుమెదపరెందుకు? విభజన హామీల్లో ఇచ్చినట్లు, గత ప్రభుత్వం చెప్పినట్లు కడపలో ఉక్కు ఫ్యాక్టరీ గురించి ఎందుకు మాట్లాడటం లేదు? మిట్టల్ పరిశ్రమను అక్కడే ఏర్పాటు చేస్తే ప్రాంతీయ అసమానతలకు కూడా నిలువరించవచ్చు కదా? విశాఖ ఉక్కుతో పాటు, రాష్ట్రాభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రత్యేకహోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధుల విషయాల ప్రస్తావన లేదెందుకు? గత పాలకుడి పాపాలన్నీ సరిదిద్దుతున్నామని చెప్పుకుంటున్న కూటమి పెద్దలు గంగవరం పోర్టులో 16 శాతంగా ఉన్న రాష్ట్రప్రభుత్వ వాటాను వదిలేసుకోవడం గురించి ఎందుకు మాట్లాడరు? 2033 నాటికి చట్టప్రకారం రాష్ట్రప్రభుత్వానికి స్వాధీనం కావాల్సిన ఆ పోర్టును కుంభకోణాలతో అలరారుతున్న అదానీకి వైఎస్ఆర్‌సిపి సర్కారు వదిలేసుకోవడం వల్ల విశాఖ ఉక్కుకు ఏర్పడిన ముప్పు అర్థం కావడం లేదా?

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

ఇంకెందుకు?

పేరు పెట్టారు. కానీ, చివరకు ఆ నీతీశే కూటమికి జెల్లకొట్టారు. మళ్లీ బీజేపీతో కలిసిపోయారు. ఇక గత ఏడాది లోక్ సభ ఎన్నికలు, ఇటీవలి మహారాష్ట్ర, హరియాణా, జమ్మూ కశ్మీర్ ఎన్నికల్లో ఇండియా కూటమిది వైఫల్యమే. తేలిగ్గా గెలుస్తాం అనుకున్న జార?ండ్ లో చచ్చీచెడి విజయం.. అదికూడా హేమంత్ సోరెన్ చలవతో. ఈ నేపథ్యంలో ఇండియా కూటమి మనుగడపై ఇప్పటికే పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో ఉద్ధవ్ థాక్రే శివసేన సైతం ఇదే వైఖరితో ఉంది. ఇప్పుడు ఇండియా కూటమిలో భాగమైన ఓ రాష్ట్ర సీఎం సైతం ఇంకెందుకు కూటమి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో.. దేశ రాజధాని ఢిల్లీలో ఫిబ్రవరిలో జరగనున్న ఎన్నికల్లో అధికార ఆప్, ప్రతిపక్ష కాంగ్రెస్ విడిగా పోటీచేస్తున్నాయి. దీనికిముందు హరియాణా ఎన్నికల్లో కాంగ్రెస్ తో పొత్తుకు ఆప్ అంగీకరించలేదు. ఇప్పుడు ఢిల్లీలో కూడా వేర్వేరుగానే రంగంలోకి దిగుతున్నాయి. ఈ పార్టీల వైఖరితో విసుగు చెందిన జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. విపక్షాల ఐక్యతను ప్రశ్నిస్తూ.. ఒక్కటిగా లేనందున కూటమి కథ చాలించాలని వ్యాఖ్యానించారు. ఎన్డీయే సర్కారును ఓడించేందుకు 'ఇండియా'గా ఏర్పడినా.. కూటమి సమావేశాలు జరగకపోవడం బాధాకరం అని ఒమర్ మండిపడ్డారు. అసలు ఇండియాకు నాయకుడు ఎవరు అని ప్రశ్నించారు. ఎజెండా ఏంటి..? ముందుకువెళ్లేది ఎలా? అని చర్చలు జరిగిన వైనమే లేదంటూ నిలదీశారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి సొంతంగా మెజార్టీ దక్కకుండా చేశామని.. అలాంటిది కూటమి భవిష్యత్ పై ఇప్పుడు స్పష్టత కొరవడిందని వ్యాఖ్యానించారు. కలిసి ఉంటామా? లేదా? అనే విషయంపై స్పష్టత లేకపోవడాన్ని తప్పుబట్టారు. ఢిల్లీ ఎన్నికల తర్వాత కూటమి పార్టీలన్నీ సమావేశం కావాలని ఒమర్ సూచించారు. లేదా లోక్ సభ ఎన్నికల కోసమే కూటమి కట్టినట్లయితే పొత్తుకు స్వస్తి పలకాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలవాలంటే ఉమ్మడిగా ఉండాలని హితవు పలికారు. ఈ దిశగా చర్చలు జరిపి స్పష్టతకు రావాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమిలో ఒమర్ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) మొదటినుంచి ఉంది. ఇటీవలి కశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ తో పొత్తుపెట్టుకుని నెగ్గింది. మరోవైపు ఒమర్ తండ్రి ఫరూక్ అబ్దుల్లా దేశంలోనే సీనియర్ నాయకుడు. మాజీ సీఎం, కేంద్ర మాజీ మంత్రి కూడా. అలాంటి పార్టీకి చెందిన సీఎం నుంచి ఇండియా కూటమిపై వ్యాఖ్యలు రావడం గమనార్హం.

వైకుంఠ దర్శనం

ద్వారం నుంచి శ్రీహరిని దర్శించుకుంటే పునర్జన్మ ఉండదన్న పురాణోక్తి ప్రజల్లోకి బలంగా చేరి పోయింది. దీంతో వైకుంఠ ఏకాదశికి ప్రాధాన్యం పెరిగిపోయింది. ఈ క్రమంలోనే తిరుపతిలో భారీ ఎత్తున భక్తులు రావడం.. తొక్కిసలాట చోటు చేసుకుని పలువురు మృతి చెందడం తెలిసిందే. ఇదిలావుంటే.. షెడ్యూల్ ప్రకారం.. తిరుమల శ్రీవారిని వైకుంఠ ఏకాదశినాడు దర్శించుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం.. టికెట్లను ఇచ్చేసింది. మొత్తం లక్షా 20 వేల మందికి మాత్రమే ఈ సారి శ్రీవారి దర్శనం వైకుంఠ ద్వారం నుంచి లభించనుంది. ఈ టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే ఈ నెల 10, 11, 12 తేదీల్లో ఉత్తర ద్వారం నుంచి శ్రీవారిని దర్శించుకునేందుకు అనుమతిస్తారు. దీని ప్రకారం.. రోజుకు 40 వేల మందిని అనుమతిస్తున్నారు. వీరు మినహా.. ఇతర సాధారణ భక్తులకు శ్రీవారి దర్శనం ఈ మూడు రోజులు దుర్లభం. అయితే.. ఈ విషయంలో టీటీడీ మరో వెసులుబాటు కల్పించింది. రోజుకు 40 వేల చొప్పున 1.20 లక్షల టోకెన్లు జారీ చేసినా.. రద్దీ కనుక సాధారణంగా ఉంటే.. ఏ రోజుకు ఆరోజు.. తిరుపతిలోని పలు కౌంటర్లలో వైకుంఠ ద్వార దర్శనం చేసుకునేందుకు వెసులుబాటు కల్పించనున్నారు. 45 నిమిషాల్లో ఖాళీ.. వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి 1.2 లక్షల టోకెన్లను టీడీపీ పంపిణీ చేయగా.. 90 కౌంటర్లలో కేవలం 45 నిమిషాల్లో టోకెన్లు పూర్తి అయ్యాయి. మిగిలిన వారు నిరాశతో వెనుదిరిగారు. అయితే.. స్థానిక కోటాలో కొందరికి సాధారణ దర్శనం కల్పించే టోకెన్లను పంపిణీ చేయడం గమనార్హం. బుధవారం రాత్రి చోటు చేసుకున్న ఘటన నేపథ్యంలో పోలీసులు పక్కా ఏర్పాట్లు చేశారు. టోకెన్ జారీ కేంద్రాల వద్ద క్యూలైన్లను పటిష్టంగా నిర్వహించారు. దీంతో 45 నిమిషాల్లోనే శ్రీవారి దర్శన టికెట్ లు అయిపోయాయి.

పక్కా ఆధారాలు?

రూ.1.75 లక్షలు బదిలీ చేయడంపై అనుమానం వ్యక్తం చేస్తున్న పోలీసులు ఆ కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. రూ.12 వేల జీతానికి పనిచేస్తున్న మేనేజర్ తన యజమాని భర్తకు అంతమొత్తం ఎందుకు పంపించాడనే విషయంపై ఆరా తీస్తున్నారు. అదేవిధంగా మానసతేజ అకౌంట్లో సుమారు రూ.25 లక్షల మేర లావాదేవీలు జరగడం, ఆయన వ్యక్తిగత అవసరాల కోసం రూ.7 లక్షలు ఖర్చు చేయడం కూడా అనుమానాలకు తావిస్తోంది. తక్కువ జీతానికి పనిచేస్తున్న మేనేజర్ అంత మొత్తం ఎలా ఖర్చు చేశాడు? ఆయనకు ఆ డబ్బు ఎలా వచ్చిందనే విషయంపై పోలీసులు విచారణ చేస్తున్నారు. కీలక ఆధారాలు లభించడంతో నిందితులను కోర్టు అనుమతితో ఒక రోజు కస్టడీకి తీసుకున్న పోలీసులు బ్యాంకులో నగదు లావాదేవీల విషయమై ప్రశ్నించినట్లు తెలుస్తోంది. మేనేజర్ మానసతేజతోపాటు డ్రైవర్ మంగారావు, మిల్లర్ ఆంజనేయులను పోలీసులు విచారించగా, మేనేజర్ పోలీసులకు సహకరించలేదని చెబుతున్నారు. దీంతో నిందితులను మరో ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు రెడీ అవుతున్నారు. అయితే నిందితులు ముగ్గురూ మాజీ మంత్రి పేర్నిని కాపాడే ప్రయత్నం చేస్తున్నట్లు చెబుతున్నారు. రేషన్ బియ్యం తరలించడంలో మాజీ మంత్రికి సంబంధం లేదని, తామే అమ్మేశామని పోలీసులకు చెబుతున్నట్లు సమాచారం. పోలీసులు మాత్రం ఈ స్టేట్ మెంట్ ను నమ్మడం లేదంటున్నారు. భారీ మొత్తంలో బియ్యం తరలించడం నిందితులకు సాధ్యం కాదని, దీనివెనుక పెద్ద హస్తం ఉందనే కోణంలోనే ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబడుతున్నారు. మరోవైపు కేసులో ప్రధాన నిందితురాలు మాజీ మంత్రి పేర్ని సతీమణి జయసుధ సైతం తనకేమీ తెలియదని అంతా మేనేజర్ మానసతేజ మాత్రమే చేశాడని చెప్పారని అంటున్నారు. దీంతో ఆమెను కూడా మరోసారి ప్రశ్నించే అవకాశం ఉందని పోలీసు వర్గాల సమాచారం. మొత్తానికి పేర్ని చుట్టూ ఉచ్చు బిగించేలా పోలీసుల విచారణ జరుగుతుందని అంటున్నారు.

మరో అరెస్టు

చెబుతున్నారు. ఆ పరిచయంతో రఘురామపై దాడికి తులసిబాబు వచ్చినట్లు సమాచారం. దీనిపై పక్కా ఆధారాలు సేకరించిన పోలీసులు విచారణకు పిలిచి ఆ తర్వాత అరెస్టు చేశారు. టీడీపీలో కీలక నేతగా ఉన్న రఘురామపై అదే పార్టీలో పనిచేస్తున్న వ్యక్తి దాడి చేశారనే సమాచారం ఆసక్తికరంగా మారింది. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా వాడివేడి చర్చ జరుగుతోంది. రఘురామపై దాడి చేశారని చెబుతున్న తులసిబాబుకు టీడీపీతో సంబంధం ఎలా ఏర్పడింది. దాడి చేసినప్పుడే ఆయన టీడీపీలో ఉన్నారా? లేక ఈ మధ్యే పార్టీలోకి వచ్చారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రకాశం జిల్లాకు చెందిన తులసిబాబుకు గుడివాడ టీడీపీతో పనేంటనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు తులసిబాబు విచారణకు వచ్చిన సమయంలో భారీ కాన్వాయ్ ని వెంటబెట్టుకుని రావడం, వెంట వచ్చిన వారు తులసిబాబుకు మద్దతుగా నినాదాలు చేయడం హీట్ పుట్టించింది. ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గం జే.పొంగులూరు మండలం రామకూరు తులసిబాబు స్వగ్రామంగా చెబుతున్నారు. ఆ గ్రామంలో మెజార్టీ ప్రజలు టీడీపీ సానుభూతిపరులైనప్పటికీ, తులసిబాబు కుటుంబం మాత్రం తొలి నుంచి వైసీపీకి సానుభూతిపరులుగా ఉన్నారని తెలుస్తోంది. నరసారావుపేటలో ఇంజనీరింగ్ చదువుకున్న తులసిబాబు పొలిటికల్ కన్సల్టెంట్గా పనిచేసేవాడని, ఆ క్రమంలో వైసీపీకి మరింత సన్నిహితంగా మారాడని పోలీసులు చెబుతున్నారు. 2019 ఎన్నికల్లో మంగళగిరిలో మంత్రి లోకేశ్ కి వ్యతిరేకంగా పనిచేసిన తులసిబాబు ఆ తర్వాత సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ కి దగ్గరయ్యారని అంటున్నారు. అదేవిధంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కుటుంబానికి సునీల్ కుమార్ తో బంధుత్వం ఉండటంతో తులసిబాబు 2022 నుంచి గుడివాడలో రాము కోసం పనిచేయడం మొదలుపెట్టినట్లు చెబుతున్నారు. టీడీపీకి ప్రతిష్ఠాత్మకమైన గుడివాడలో మాజీ మంత్రి కొడాలి నానిని ఓడించేందుకు బలమైన ప్రణాళికలు వేసిన తులసిబాబు అక్కడి పార్టీ క్యాడరుతో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకున్నట్లు చెబుతున్నారు. సొంత నియోజకవర్గంలో వైసీపీ, గుడివాడలో టీడీపీకి పనిచేస్తున్న తులసిబాబు.. సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమారుతో ఉన్న పరిచయం వల్లే రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడిగా మారాడని చెబుతున్నారు. అయితే ఈ కేసులో ప్రధాన నిందితుడు, సీఐడీ రిటైర్డ్ ఏఎస్పీ విజయ్ పాల్ మాత్రం పోలీసుల ఆరోపణలతో విభేదిస్తున్నట్లు చెబుతున్నారు. మొత్తానికి రఘురామ కేసులో నిందితుడికి టీడీపీతో సంబంధాలు ఉండటం చర్చకు తావిస్తోంది.

సూపర్ సిక్స్..

ఇబ్బందిని కలిగించే పరిణామం అవుతుంది. అందుకే కేంద్రం ఇచ్చే సాయం మీదనే ఏపీ ఆశలు పెట్టుకుంది. అప్పులకు ఉదారంగా పచ్చ జెండా ఊపకుండా స్పెషల్ గ్రాంట్స్ కిందనో లేదా ప్రత్యేక నిధుల కిందనో ఏదో విధంగా కేంద్రం ఏపీకి సాయం అందిస్తే అపుడు రాష్ట్రం నెమ్మదిగా ఈ హామీల అమలుకు ముందుకు కదలవచ్చు. మరి ఆ విధంగా చేయాలన్నదే బాబు ఆలోచన అని అంటున్నారు. సభా వేదిక మీద ప్రధాని మోడీ ఉండగానే ఆయన సూపర్ సిక్స్ హామీలు అన్నవి టీడీపీ బాధ్యత కాదు ఎన్డీయేది అని స్పష్టంగా చెప్పారని అంటున్నారు. నిజానికి ఈ హామీల వల్ల ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చింది. ఇక్కడ ఎంపీల మద్దతుతో కేంద్రంలో మూడవసారి మోడీ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేశారు. అంటే ఈ హామీల ఫలాలను బీజేపీ కూడా అందుకున్నది అని తర్కానికి అందేలాగా ఆలోచన చేయవచ్చు. ఇక ఏపీలో ప్రభుత్వాన్ని టీడీపీ ప్రభుత్వం అని అనడం లేదు ప్రధాని సైతం సభా వేదిక మీద ఎన్డీయే ప్రభుత్వం అని చెబుతున్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని అంటున్నారు. మరి ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ఉంది. హామీలు అయినా అభివృద్ధి కార్యక్రమాలు అయినా కేంద్రం సహకారం అందిస్తేనే తప్పకుండా అమలు అవుతాయి. మరి ఆ విధంగా చేయాలని బాబు చెప్పకనే చెప్పారని అలా మోడీని ఫిక్స్ చేశారని అంటున్నారు. మరి ఎన్డీయే ఎన్నికల మేనిఫేస్టోని చేతిలో పట్టుకోకుండా ఫోట దిగకుండా ఆనాడు ఏపీ బీజేపీ వ్యవహారాల ఇంచార్జి పక్కకు వెళ్లారు.మరి ఇపుడు సూపర్ సిక్స్ హామీల విషయంలో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కేంద్ర ప్రభుత్వం ఏ మేరకు సాయం ఇస్తుంది ఏ మేరకు అండగా నిలుస్తుంది అంటే ఆలోచించాల్సిన విషయమే అని అంటున్నారు.

జగన్ యూకే టూర్

జగన్ యూకే వెళ్తున్నారు! మరోపక్క జగన్ తాజా పాస్ పోర్ట్ పొందేందుకు అవసరమైన నాన్ అబ్జెక్షన్ సర్టిఫికెట్ ను జారీ చేస్తూ హైకోర్టు ఇప్పటికే తీర్పు ఇచ్చింది. ఇందులో భాగంగా... ఐదేళ్ల కాల వ్యవధితో జగన్ కు పాస్ పోర్ట్ జారీ చేయాలని ఉన్నత న్యాయస్థానం అధికారులను ఆదేశించింది. తన కుమర్తె డిగ్రీ ప్రధానోత్సవ కార్యక్రమం నిమిత్తం జగన్ యూకే వెళ్లేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. వాస్తవానికి.. జగన్ కు ఐదేళ్ల కాల వ్యవధితో పాస్ పోర్టు జారీకి ఎన్.వో.సీ. ఇవ్వాలంటే ఆయన స్వయంగా కోర్టు ముందు హాజరవ్వాలని, రూ.20 వేలతో వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని విజయవాడ ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం ఇటీవల ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆ ఆదేశాలను రద్దు చేయాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై వాదనలు విన్న జస్టిస్ శ్రీనివాస్ రెడ్డి తన నిర్ణయాన్ని వెలువరించారు. ఇందులో భాగంగా... ఎన్వోసీ జారీ చేయాలన్న జగన్ అభ్యర్థనను తిరస్కరిస్తూ ప్రత్యేక కోర్టు చెప్పిన కారణాలేవీ చెల్లవని.. అందువల్ల ప్రత్యేక కోర్టు ఉత్తర్వులను రద్దు చేస్తున్నామని తీర్పులో పేర్కొన్నట్లు తెలుస్తోంది! దీంతో... ఈ నెల 11న జగన్ యూకే టూరుకు లైన్ క్లియర్ అయినట్లే నని అంటున్నారు.

రోజా సంచలన వ్యాఖ్యలు!

అత్యుత్సాహం వల్లే భక్తులంతా ఒక్కసారిగా రావడంతో తొక్కిసలాట జరిగిందని పేర్కొన్నట్లు తెలుస్తోంది. మరోపక్క అధికారులపై చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. మరోపక్క... ఈ ఘటనకు సంబంధించి పోలీసులు నమోదు చేసిన ఎఫ్.ఐ.ఆర్. లో బీ.ఎన్.ఎస్. సెక్షన్ 194 పెట్టారని.. అంటే.. ఈ ఘటనకు ఎవరూ బాధ్యులు కాదని.. కేవలం ప్రమాదవశాత్తు జరిగిందన్నట్లుగా కేసు నమోదు చేశారని.. వాస్తవానికి 105 సెక్షన్ కింద కేసులు నమోదు చేయాలని వైసీపీ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. %ూ%అవును... తిరుపతిలో జరిగిన పెనువిషాదంపై స్పందించిన ఆర్కే రోజా... చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా రాష్ట్రంలో చావులే అని.. గతంలో పుష్కరాల్లో తొక్కిసలాట, నేడు వైకుంఠ ఏకాదశి ముందు ఈ దారుణం జరిగిందని.. టీటీడీ చరిత్రలో ఏనాడూ ఇలాంటి ఘటన జరగలేదని.. దీనికి పూర్తిగా ప్రభుతం, టీటీడీ అలసత్వమే కారణం అని రోజా అన్నారు. ఈ సందర్భంగా ఇటీవల తెలంగాణలో జరిగిన సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనను ప్రస్థావించారు రోజా. ఇందులో భాగంగా... సంధ్య థియేటర్ లో ఆయనకు సంబంధం లేకుండా తొక్కిసలాట జరిగినప్పుడు అక్కడ ఓ మహిళ చనిపోతే అల్లు అర్జున్ పై బీ.ఎన్.ఎస్.105 సెక్షన్ కింద కేసు నమోదు చేశారని రోజా గుర్తు చేశారు. ఇక్కడ ప్రతీ ఏటా లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి.. వారికి భద్రతతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉన్న చంద్రబాబు నుంచి టీటీడీ ఛైర్మన్, పాలక మండలి నుంచి కింది స్థాయి పోలీసుల వరకూ అందరూ బాధ్యత వహించాలి కదా అని రోజా ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎఫ్.ఐ.ఆర్. కాపీలను చూపించారు. ఇందులో భాగంగా... పద్మావతి పార్కులో ఐదు మంది చనిపోతే సెక్షన్ 105 కింద కేసులు పెట్టాల్సిందిపోయి వీళ్లు సెక్షన్ 194 పెట్టారని.. ఇదే క్రమంలో... విష్ణు నివాసం వద్ద ఒకరు చనిపోతే అక్కడ కూడా ఇదే విధంగా సెక్షన్ పెట్టి ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేశారని రోజా తెలిపారు. అంటే.. దీనికి ఎవరూ బాధ్యులు కాదని, కేవలం ప్రమాదవశాత్తు జరిగిన ఘటన అని చెప్పలనుకుంటున్నారని మండిపడ్డారు.

పవన్ ఆరా!

చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డీఎస్పీ చెంచుబాబు లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికరులను పవన్ కల్యాణ్ తనదైన శైలిలో ప్రశ్నించారు. ఇందులో భాగంగా... భక్తులను ఎందుకు ఒకేసారి క్యూలైన్లలోకి వదలాల్సి వచ్చింది? అని పవన్ కల్యణ్ అధికారులను ప్రశ్నించారు. దీంతో... హైవేకు దగ్గరగా ఉండటంతో భక్తులు పెద్ద ఎత్తున పద్మావతి పార్కుకు వచ్చారని అధికారులు తెలిపారని తెలుస్తోంది. మరోపక్క అప్పటికే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు.. బైరాగిపట్టెడ వద్ద ఘటనాస్థలాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా.. ఘటనకు గల కారణాలు, ప్రభుత్వం తరుపున బాధితులకు అందిస్తున్న సహాయ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటన ఎందుకు జరిగిందో సమాధానం చెప్పాలని సూచించారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులపై చంద్రబాబు మీడియా ముందు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు తీసుకున్నప్పుడు దాన్ని నెరవేర్చాలని.. తమాషా అనుకోవద్దని బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

లోకేష్‌ని ఇక ఆపేది ఎవరు ?

కచ్చితంగా ముఖ్య ఆకర్షణ అనుకున్నారు. అలాగే పవన్ ఒక ఆకర్షణగా ఉన్నారు. కానీ అనూహ్యంగా నారా లోకేష్ హైలెట్ అయ్యారు. ఎంతలా అంటే ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు కుటుంబంతో సహా ఒక సారి ఢిల్లీ వచ్చి తనను కలవమని కోరినంతగా. అంతే కాదు నారా లోకేష్ ప్రసంగం చేస్తూ ఉంటే మోడీ ఎన్నడూ లేనిది ఆసక్తిగా విన్నారు. పదే పదే నమో అంటూ లోకేష్ మంత్రం చెబుతూంటే దానికి మంత్ర ముగ్ధుడైనట్లుగా ప్రధాని మోడీ కనిపించారు. టీడీపీలో చంద్రబాబుతో మోడీ దోస్తీ పాతది. ఆయన గురించి బాగా తెలుసు. కానీ విశాఖ సభలో మాత్రం మోడీకి అర్థమైంది తెలిసింది మరోటి ఉంది. అదే టీడీపీకి బలమైన భావి వారసుడు సిద్ధంగా ఉన్నారు అని. మోడీ సైతం లోకేష్ పట్ల వాత్సల్యం చూపించారు కాబట్టి ఆయనకు ఆశీస్సులు అందించినట్లే అనుకోవాలి. ఇక లోకేష్ గురించి చెప్పుకుంటే టీడీపీ సింగిల్ గా ఏపీలో ప్రభుత్వం స్థాపిస్తే ఆయనే ఉప ముఖ్యమంత్రి. ఇందులో ఎవరికీ ఏ రకమైన డౌట్లూ ఉండాల్సిన అవసరం లేదు. అయితే ఈ రోజుకీ టీడీపీకి సొంతంగా బలం ఉంది. 135 దాకా సీట్లు ఉన్నాయి. కానీ పొత్తు ధర్మంతో జనసేన బీజేపీలతో కలసి కూటమిని ఏర్పాటు చేసింది. అలా కూటమి పక్షాన రెండవ అతి పెద్ద పార్టీగా ఉన్న జనసేనకు ఉప ముఖ్యమంత్రి పదవి దక్కింది. పవన్ ఆ పదవిలో కుదురుకున్నారు. ఇక చంద్రబాబుతో సరిసమాన హోదాతో ఆయన ముందుకు సాగుతున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడు నెలలు నిండిపోయాయి. అటు బాబు ఇటు పవన్ తప్ప మూడవ పేరు వినిపించడం లేదు. కానీ లోకేష్ ప్రాధాన్యత అంతకంతకు పెరుగుతోంది. అది జన ముఖంగా తెలియాలీ అంటే ఆయన ఇమేజ్ ని పెంచాలీ అంటే ఏమి చేయాలో అవన్నీ చేయమని ఎటువంటి శషభిషలు పెట్టుకోవద్దు అంటూ టీడీపీ అనుకూల మీద ఒక వైపు ఊదరగొడుతోంది. టీడీపీ అధినాయకత్వాన్ని అలెర్ట్ చేస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలకు ఒక ప్రత్యేకత.. 823 ఏళ్లకు ఒకసారి మాత్రమే వస్తుందంట పరిస్థితి ఇలాగే కొనసాగితే 2029 నాటికి జగన్ పవన్ తో సరిసమానంగా ఇమేజ్ లోకేష్ కి దక్కదని కూడా హెచ్చరిస్తోంది. అందుకేనేమో అన్నట్లుగా ప్రధాని సభలో లోకేష్ ని ముందు పెట్టి హైలెట్ చేశారు. ఇక ఫ్లెక్సీలలో ఎక్కడ చూసినా బాబు పవన్ తో పాటు లోకేష్ కి ప్రాధాన్యత ఇచ్చారు. ఇక ఇవ్వాల్సింది చేయాల్సింది ఒకటి మిగిలి ఉంది అదేంటి అంటే ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం. అది కనుక ఇస్తే ఇలా అడపా తడపా జరిగే ప్రధాని స్థాయి పెద్దల స్థాయి సభలలో హైలెట్ కావడం కంటే పర్మినెంట్ గా ప్రతీ రోజూ హైలెట్ కావచ్చు. అంతే కాదు బాబు వారసుడు లోకేష్ బాబు అన్నది సాదర జనానికి కూడా అర్థమయ్యేలా మెసేజ్ ని కూడా పంపించవచ్చు. ఈ విషయం టీడీపీ పెద్దలకు తెలియదా అంటే తెలుసు. కానీ ఎందుకు ఆలోచిస్తున్నారు అంటే ఒక వ్యూహం ప్రకారమే అనుకోవాలి. ఒకే ఒక ఉప ముఖ్యమంత్రి ఇస్తేనే తాను తీసుకుంటాను అని పవన్ కండిషన్ పెట్టారు అని ఒక వార్త అప్పట్లో ప్రచారం అయితే సాగింది. అదెంత వరకూ నిజమో తెలియదు. అయినా సరే లోకేష్ ని ఉప ముఖ్యమంత్రిని చేద్దామని అనుకుంటే ఆపేదెవరు అన్న ప్రశ్న ఉండనే ఉంది. ఇక కొత్త తెలుగు సంవత్సరం ఉగాది తరువాత ఏపీ మంత్రి వర్గంలో మార్పుల

విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

ప్రజలందరికీ మంచి జరగాలని రాష్ట్ర ప్రజలకు

సంక్రాతి శుభాకాంక్షలు

తెలుగు సంప్రదాయంగా కంబాల సంక్రాతి సంబరాలు వేడుకలు

గోకవరం సీఎండీ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు

అంగరంగ వైభవంగా బోగి మంటలు వెలిగించి సంబరాలు

ప్రారంభించిన రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల

గోకవరం,విశ్వం వాయిస్ న్యూస్: : తూర్పుగోదావరి జిల్లా గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ ప్రాంగణం,బీజేపీ నియోజకవర్గ కార్యాలయం వద్ద బుధవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతాపార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సాంప్రదాయ పంచెకట్టుతో సతీసామెతంగా కంబాల శ్రీనివాసరావు ఉదయాన్నే భోగి మంటలు వెలగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కుటుంబ సమేతంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.బోగి మంటలు, గంగిరెద్దులకు సారేను సమర్పించడం,హరిదాసు కీర్తనలు,గొబ్బెమ్మలు, గాలిపటాలు, భోగి పళ్ళు, ధన్యగారాలు,గడ్డివాములు, ఎడ్ల బండ్లు,సాంస్కృతిక కార్యక్రమాలు,కోలాటాలు, ముగ్గుల పోటీలు,గాలిపటాలు, బొమ్మల కొలువులు, ఆటల పోటీలు, సంక్రాంతి నృత్యాలతో సంబరాలు కనుల పండుగా జరిగాయి. సీఎండీ ప్రాంగణాన్ని చక్కటి పల్లెటూరు వాతావరణం ఉట్టిపడేలా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంక్రాంతి ప్రజలందరికీ జీవితాల్లో వెలుగు నింపాలని, ఎల్లప్పుడూ సుఖ, సంతోషాలతో జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఏటా పాడి పంటలు బాగా పండాలని, అన్నదాతలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల వారు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి సంబరాల కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందన్నారు. వచ్చే ఏడాది మరింత ఘనంగా సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తామన్నారు. మనం జరుపుకునే ప్రతి పండుగకు ఒక విశిష్టమైన చరిత్ర ఉందన్నారు. మన సాంస్కృతి సంప్రదాయాలను, ప్రతి ఒక్కరు పాటిస్తూ గౌరవించాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలిపొందిన విజేతలకు కంబాల శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. మొదటి విజేతగా పలమశెట్టి రాజేశ్వరికి 15,000 రూపాయలు, రెండోవ విజేతగా నండూరి ఉమాదేవి 10,000 వేలు రూపాయలు, మూడవ విజేతగా దాసం నాగదేవి 5,000 వేలు రూపాయలు, నగదును, ఎనిమిది మందికి కన్సల్టేషన్ కింద ఒక్కొక్కరికి 2,000 వేలు చొప్పున నగదును బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా కళ్యాణ్, బంధువులు శ్రేయాభిలాషులు, అభిమానులు ప్రజలు, మహిళలు, యువత, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ఆధ్వర్యంలో 41 వ డివిజన్లో

సంక్రాంతి సంబరాలు

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక 41వ డివిజన్ కోటిలింగాల పేట మున్సిపల్ ప్రైమరీ ప్రాథమిక పాఠశాల నందు కూటమి నాయకుల ఆధ్వర్యంలో చిన్నారులతో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా టిడిపి మాజీ కార్పొరేటర్ మర్రి దుర్గా శ్రీనివాస్ , బీజేపీ 8వ మండల అధ్యక్షుడు నందివాడ సత్యన్నారాయణ , బీజేపీ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ వీరా వీరంజనేయులు , బీజేపీ మండలం పూర్వ అధ్యక్షులు కాకరాల పవన్ కుమార్,టీడీపీ డివిజన్ అధ్యక్షుడు ఇంజమూరి సత్యన్నారాయణ , జనసేన నాయకులు సుంకర బుజ్జి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులతో బోగీ మంటలు,ముగ్గుల పోటీలు , వ్యాసరచన పోటీలు నిర్వహించడంతో పాటు పిండి వంటలు ప్రదర్శన ఏర్పాటు చేశారు.అనంతరం ముగ్గుల పోటీలలో మరియు వ్యాసరచన పోటీలలో విజేతలకు కూటమి నాయకులు బహుమతులు అందజేశారు.ఈ సంక్రాంతి సంబరాలలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎమ్.రత్న జ్యోతి,ఉపాధ్యాయులు ఎమ్ లక్ష్మీ ప్రసన్న, యు. లావణ్య , వి .మాధవిలత,పాఠశాల పేరెంట్స్ కమిటీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సినీఎగ్జిబిటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా కోళ్ళ అచ్యుత రామారావు

ఏకగ్రీవ ఎన్నిక

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ : ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా సినీఎగ్జిబిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కోళ్ళ అచ్యుత రామారావు(శివజ్యోతి థియేటర్)ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం రాజమహేంద్రవరం సూర్య హోటల్ లో జరిగిన సినీ ఎగ్జిబిటర్ల సర్వసభ్య సమావేశం లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కాకినాడ శ్రీలక్ష్మి టాకీస్ శ్రీనుబాబు,కోశాధికారిగా మండపేట సత్యశ్రీ రాంబాబు , ఇద్దరు ఉపాధ్యక్షులుగా పిఠాపురం సత్య థియేటర్ చినబాబు,ద్రాక్షారామ సదాశివ రావు,సంయుక్త కార్యదర్శిగా లక్కవరం వేణుగోపాల్ థియేటర్ నాని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు 8మంది సభ్యులతో కూడిన కొత్త కమిటీని కూడా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో అనుశ్రీ సత్యనారాయణ ,సురేష్ మూవీస్ లక్ష్మణరావు,గీతా ఫిలిమ్స్ వెంకటేశ్వరరావు , విజయలక్ష్మి సినిమాస్ అంజి , గౌరీ శంకర్,సత్తిరెడ్డి,హరిబాబు , జగ్గంపేట శివ,రాజమండ్రి సూర్య థియేటర్ కాంప్లెక్స్ సూరప రాజు,అప్సరా థియేటర్ సత్యకుమార్,తదితర ఎగ్జిబిటర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కోళ్ళ బాబుకు పలువురు ఎగ్జిబిటర్లు శుభాభినందనలు తెలిపారు.

ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీగా

ధర్నాలకోట

రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్: ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తూర్పుగోదావరి జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శిగా న్యాయవాది ధర్నాలకోట వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. గురువారం రాజమహేంద్రవరం, గాంధీపురంలోని కార్యాలయంలో కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డి ఎస్ రాజేశ్వరరావు చేతుల మీదుగా వెంకటేశ్వరరావుకు నియామక పత్రం అందజేశారు. గత 25 ఏళ్లుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్విరాన్మెంటల్ ప్రొడక్షన్ కౌన్సిల్ కృషి చేస్తుందని, పర్యావరణ వాహిని పత్రికను కూడా నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు రాజేశ్వరరావు తెలియజేశారు.పర్యావరణ పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నూతన ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శులుగా విశ్రాంత టొబాకో బోర్డు ఫీల్డ్ ఆఫీసర్ ఎద్దు కాటంస్వామిని,కట్టా సత్య ప్రసాద్,పెదగాడి సన్యాసిరావు లకు నియామక పత్రాలు అందజేశారు.

తిరుపతి ఘటనలో మృతులకు

ప్రగాఢ సానుభూతి

ఈ సంఘటనపై పూర్తి విచారణ జరిపిస్తాం

బిజేపి నేత లంకా దినకర్

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి రాజమండ్రి స్థానిక బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులతో కలసిన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి లో జరిగిన దుర్ఘటనలో మరణించిన వారందరికీ ప్రగాఢ సానుభూతి,తొక్కిసలాట అంశం విచారణ తరువాత స్పందిస్తాము ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2 లక్షల 8 వేల కోట్లు పెట్టుబడులు రాష్ట్రానికి మంజూరు చేసారు. ఉద్యోగ,ఉపాధి కల్పనకు, ఆర్థికంగా రాష్ట్రం పురోగతి సాధించడానికి దోహద పడుతుంది.భవిష్యత్తులో సైతం రాష్ట్ర అభివృద్ధి, పురోగతికి, ప్రజల సంక్షేమానికి కేంద్రం చేయుతనిస్తుంది అన్న భరోసా ప్రధాని మోదీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కేంద్రం నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు కావడానికి కృషి చేశారు.కేంద్ర పథకాలు, ప్రాజెక్టులు పురోగతి ఏవిధంగా సాగుతుంది అని సమీక్ష రావడానికి మూల కారణం. గత అయిదు సంవత్సరాలలో ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కున్నాము, వాటిని అధిగమించి ముందుకు ఎలా వెళ్ళాలి అని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి భవిష్యత్తులో మెరుగ్గా పథకాలు, ప్రాజెక్టులు అమలు అయ్యే విధంగా సలహాలు, సూచనలు ఇవ్వడానికి ఈ సమీక్ష ఉపయోగపడుతుంది.కేంద్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాలకు ఇప్పటికే 100 కోట్లు మౌలిక సదుపాయాలు కోసం మంజూరు చేసింది. ఎంపీ పురంధేశ్వరి 2027 పుష్కరాలకు కేటాయింపులు చేయించారు. పేపర్ మిల్లు అంశం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లిము.పథకాలు ఆవాస్ యోజన, టిడ్కో ఇల్లు నిజమైన లబ్దిదారులకు మంజూరు పై చర్చించాము. బాధ్యతాయుతమైన స్థానంలో పనిచేసేటప్పుడు, రాజకీయమైన వాఖ్యలు చెయ్యడం తిరుపతి ఘటన వాస్తవాలు తెలుస్తాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, టిటిడి బోర్డు ఘటనలో మరణించిన వారి కుటుంబసభ్యులకు సంతాపం తో పాటు సహాయ సహకారాలు అందిస్తారు మానవ తప్పిదమా, కల్పితమా అన్నది విచారణ తరువాత మాట్లాడాలి, ముందే మాట్లాడటం మంచి పద్ధతి కాదు.ఉపాధి హామీ పథకం నిధులు గత ప్రభుత్వం దారి మల్లించింది అని ఆయన విమర్శించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బొమ్మల దత్తు, నర్సిపల్లి హారిక,ఆడబాల రామకృష్ణ,వీరాంజనేయులు, పద్మావతి,న్యాయవాది నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ ధర్నా

ఇచ్చిన మాటను చంద్రబాబు నిలబెట్టుకోవాలి

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు

కాకినాడసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ : ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు స్వంత గృహం లేక అద్దెలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్న నిరు పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇచ్చి గృహ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. ఇళ్లులేని నిరు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కూటమి సర్కారు ఎన్నికల్లో ఇచ్చిన ఇళ్ల స్థలాల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారము ఉదయం స్థానిక ఎంఆర్ఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, ఇళ్ల స్థలాలకు ఆర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇళ్ళు లేని పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు కేటాయిస్తామన్న వాగ్దానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన జగనన్న నివేశనా స్థలాల లబ్ధిదారులకు పట్టణాల్లో సెంటుకు బదులుగా రెండు సెంట్లు,గ్రామాల్లో సెంటున్నరకు బదులు మూడు సెంట్లు ఇస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ నెరవేర్చాలని కోరారు.అలాగే గృహ నిర్మాణానికి 5 లక్షలు రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జగన్ ఇచ్చిన ఇళ్ల స్థలాల భూ సేకరణలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వచ్చే నెలలో కలెక్టరేట్ ల వద్ద ధర్నాలు చేపడతామని, అప్పటికీ ప్రభుత్వం దిగిరాక పోతే ఇళ్ల స్థలాల సాధన సమితి ఏర్పాటు చేసి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. సిపిఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కె బోడకొండ మాట్లాడుతూ చాలీ చాలని వేతనాలతో బ్రతుకుతున్న పేదలు అద్దెలు కట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి సత్వరమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు కోరుతూ దశలవారీ ఆందోళనలు చేపడతామని మధు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, సీపీఐ నాయకులు ఎంఎస్ నారాయణ, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు వర్దన్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు కావలసిన

అవసరాలను తెలుసుకోవాలి

సర్పంచ్ భార్గవి



ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్. ఏలేశ్వరం:మండలంలోని తూర్పు లక్ష్మీపురం గ్రామంలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2025 26 ఆర్థిక సంవత్సరమునకు ప్రణాళిక తయారీలో భాగంగా బాలల సభను గ్రామ సర్పంచ్ వీరం రెడ్డి సత్య రాణి నాగ భార్గవి అధ్యక్షత గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భార్గవి మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన అవసరాలను తెలుసుకోవడం,కిశోర వికాసం, బాలల హక్కులు,బాల్యవివాహాల నిషేధ చట్టం, ఫోక్స్ చట్టం గురించీ విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ బాలల సభ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇసనగిరి శివప్రసాద్,ఐసిడిఎస్ సూపర్వైజర్, స్కూల్ చైర్మన్,అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన డిప్యూటీ తాసిల్దార్ పి.జనార్ధన్ రావు

ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర... హెడ్ తాస్ వేసిన సర్పంచ్ కోసు లక్ష్మణ్.

దేవీపట్నం,విశ్వం వాయిస్ న్యూస్: : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి గుడి వెనుక ఎంపీపీ స్కూల్ ఎదురుగా ఉన్న ప్లే గ్రౌండ్లో బుధవారం ఉదయం డిప్యూటీ తాసిల్దార్ పి.జనార్ధన్ రావు ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర చేతుల మీదుగా దేవీపట్నం మండల లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారని, హెడ్ టాస్ సర్పంచ్ కోసు లక్ష్మణ్ చేతుల మీదుగా వేసి ప్రారంభించారని ఆదివాసి జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా దేవిపట్నం మండల డిప్యూటీ తాసిల్దార్ పి.జనార్ధన్ రావు మాట్లాడుతూ క్రిస్మస్, నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రారంభించిన దేవీపట్నం మండల లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొంటున్న ప్లేయర్స్ అందరూ స్నేహభావంతో ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఆటలు ఆడుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ మొదటి బహుమతి ప్రైజ్ మనీ పదివేల రూపాయలు కీర్తిశేషులు సిద్ధ బత్తుల భాస్కరరావు,రెండో బహుమతి ప్రైజ్ మనీ ఐదు వేల రూపాయలు కీర్తిశేషులు సిద్ధబత్తుల శశిరేఖ,మూడో బహుమతి ప్రైజ్ మనీ మూడు వేల రూపాయలు కీర్తిశేషులు గొడ్డలి సత్యనారాయణ,సీల్డ్ బహుమతులు కీర్తిశేషులు సింబోతుల నాగకుమారి, కీర్తిశేషులు దూసరి బాబురావు గార్ల జ్ఞాపకార్థం గెలుపొందిన వారికి 13వ తేదీన అందించడం జరుగుతుందన్నారు. ఆర్గనైజర్ ఎస్.రవి మాట్లాడుతూ దేవీపట్నం మండల లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్ ను రిబ్బన్ కట్ చేసి,మొదటి వాలీబాల్ టీమ్స్ మడిపల్లి,కచ్చులూరు టీమ్స్ మధ్య వాలీబాల్ సర్వీస్ చేసి దేవీపట్నం డిప్యూటీ తాసిల్దార్ పి.జనార్ధన్ రావు,ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో జగన్,బండారు వీరబాబు,సింబోతుల దుర్గాప్రసాద్,ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి,బిజెపి మండల అధ్యక్షుడు కారం రామన్న దొర, డి. హరిబాబు,కె.శ్రీధర్, సిహెచ్.విద్యాసాగర్ మరియు వాలీబాల్ ఆర్గనైజర్లు మరియు అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్: కోడిపందేలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్‌కుమార్ హెచ్చరించారు. గురువారం అమలాపురం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు రెవెన్యూ, పోలీస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి కోడి పందేల నిర్వహణను అడ్డుకోవడానికి తీసుకోవలసిన చర్యలపై సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కోడిపందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని.. సంక్రాంతి సందర్భంగా ఎవరైనా కోడిపందేలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి, అమలాపురం కొత్తపేట రామచంద్రపురం రెవిన్యూ డివిసన్ అధికారులు కే మాధవి, శ్రీకర్, డి అఖిల,అమలాపురం డి.ఎస్.పి టిఎస్ఆర్కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు.

ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.లక్ష్మీ తులసి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయడం మన బాధ్యత అన్నారు. అనంతరం ఎస్ఎంసి చైర్మన్ కర్రోతు గాంధీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని, సంక్రాంతి పండుగలను ఆనం దంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి వైస్ చైర్మన్ కె.సూర్య కుమారి,ఉపాధ్యాయులు వెన్నా శ్రీనివాసరావు, ఎం.లోవ ప్రసాద్, ఎం. చిన్నబాబు, ఎ.సూరన్న దొర, ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాలో కోడిపందాలు, జూద క్రీడలపై నిషేధం అమలు చేయాలి

ఆర్డీవో మల్లిబాబు

కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ రెవిన్యూ డివిజన్ పరిధిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించే కోడిపందాలు ఇతర జూద క్రీడలపై నిషేధం విధిస్తున్నామని కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు తెలిపారు. గురువారం మల్లిబాబు అధ్యక్షతన ఆయన కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే సంప్రదాయ సంక్రాంతి పండగల నేపథ్యంలో కోడిపందాలు, జూద క్రీడల నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి తీసుకొను చర్యలపై చర్చించారు. హైకోర్టు ఆదేశాల మేరకు రాబోయే సంక్రాంతి పండుగ సీజన్‌లో కోడిపందాల నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి మండల స్థాయిలో సంయుక్త తనిఖీ బృందాల ఏర్పాటు చేయాలని సూచించారు. సంయుక్త తనిఖీ బృందములు నుండి తమ మండలం పరిధిలో అన్ని గ్రామాల్లో క్రమం తప్పకుండా పర్యటించి సంప్రదాయ సంక్రాంతి పండుగలను జరుపుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు. సంయుక్త తనిఖీ బృందాలు సామాజిక మాధ్యమాలు ద్వారా కోడి పందేలు జరుగకుండా స్థానిక జంతు హింస నివారణ సంఘ సభ్యులను పోలీసు, స్వయం సహాయక బృందాలను, వాలంటీర్లను సమన్వయం చేసుకుని విస్తృత ప్రచారము చేయాలన్నారు. ఈ సమావేశంనకు తహశీల్దార్లు, సబ్ ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు.

సాంప్రదాయాలను కొనసాగించలేక కళాకారుల అవస్థలు

- ఆధునిక పుంతలు తొక్కుతున్న సంప్రదాయాలు - ఆధునికత జోడించుకున్న హరిదాసులు

కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్: ఆధునిక యుగంలో సాంప్రదాయాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. సాంప్రదాయాలను కొనసాగించలేక అవస్థలు పడుతున్నారు. తాత ముత్తాతల నుండి వస్తున్న ఆనవాయితీని హరిదాసులు కొనసాగించేందుకు ఆధునిక పద్ధతులను అవలంబిస్తున్నారు. అక్షయపాత్ర నెత్తిన పెట్టుకుని ఒక చేత్తో తంభూర చేతపట్టి మరో చేతితో చిడతలు వాయించుకుంటూ తన స్వర గానంతో సంకీర్తనలు పాడుకుంటూ వీధి వీధి తిరుగుతూ ప్రతి గుమ్మం వద్దకు వెళ్లి హరిదాసు కనిపించేవారు.హరిదాసు గానం వినగానే బయటకు వచ్చి తమకు తోచిన దానం ఇచ్చేవారు.ఇప్పుడు ఆ పద్ధతి పోయింది.మారిన ఆధునిక యుగంలో మోటారు వెహికల్ పై అక్షయపాత్ర అమర్చుకుని రికార్డింగ్ పాటలతో రయ్ రయ్ మంటూ హరిదాసు వచ్చుచున్నారు.హరిదాసులో అప్పటికల కనిపించడం లేదని హరిదాసుతో మాటామంతి కలపగా పూర్వపు సాంప్రదాయాల మాదిరి కాలినడకన వీధి వీధికి తిరిగి ఇంటింటికి వెళ్ళటం చాలా కష్టతరంగా ఉందని హరిదాసు చెప్పారు.అప్పటికి ఇప్పటికీ గ్రామాలు పెద్దవి అయినాయి. వీధులు పెరిగాయి. జనం పెరిగారు.కాలినడకన తిరగడానికి మాకు ఓపికలు తగ్గాయి.శరీరం సహకరించడం లేదని అందువలన ఆధునిక పద్ధతులను అవలంబించి వస్తుందని హరిదాసు తెలిపారు.బలి చక్రవర్తి పరిపాలన కాలంలో వామన అవతారంలో కృష్ణ పరమాత్ముడు దానం కోసం బలి చక్రవర్తి ఇంటికి వస్తాడు. మూడు అడుగుల దానం కోరతాడు.దానవిచ్చే క్రమంలో బలి చక్రవర్తి బలైపోతాడు. దానానికి మెచ్చిన శ్రీకృష్ణ పరమాత్ముడు బలి చక్రవర్తిని వరం కోరుకోమనగా ధనుర్మాసం నెల అంతా పరిపాలన నాదై ఉండాలి. ఏ లోటు లేకుండా సిరి సంపదలతో భోగభాగ్యాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని బలి చక్రవర్తి కోరతాడు.ఆ వరంలో భాగంగానే హరిదాసుల

సంకీర్తనలు గంగిరెద్దుల విన్యాసాలు ఆటపాటలు భోగభాగ్యాలతో ధనుర్మాసం నెల అంతా కొనసాగుతుంది. ధనుర్మాసం ప్రారంభం కాగానే హరిదాసు రాకతో సంక్రాంతి సందడి నెలకొంటుందని హరిదాసు తెలిపారు.

సంక్రాంతికి మొదటి అతిథిగా హరిదాసు విచ్చేస్తారు.

హిందువుల పండగలలో ప్రత్యేకత కలిగిన పండగ సంక్రాంతి.పాడిపంటల సిరి సంపదలతో రంగురంగుల ముగ్గులు హరివిల్లులతో రకరకాల పిండి వంటలతో సంక్రాంతి పండుగ జరుపుకుంటారు.కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్నా సంక్రాంతికి వచ్చేస్తారు. కొత్త అల్లుళ్ల రాకతో సంక్రాంతి సందడి మరింత రెట్టింపు అవుతుంది.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సాంప్రదాయాలు కొనసాగాలని కోరుకుందాం.

వాడపల్లిలో భద్రతా చర్యలు పటిష్టం చేయాలి

ముత్యాల బాబ్జి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి

కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్: కోనసీమ తిరుపతి శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చిన తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా భక్తుల రాకను పురస్కరించుకుని దేవదాయ శాఖ తగు చర్యలు తీసుకోవాలి.భక్తులు రద్దీని దృష్టిలో పెట్టుకొని తగు విధంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలి తిరుపతిలో జరిగిన దురదృష్టకర సంఘటన గుర్తించుకుని,రాష్ట్రంలో ప్రతి దేవాలయములు లో భద్రత ఏర్పాట్లు ఉన్నతాధికారులు స్వయంగా పర్యవేక్షించాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం పురస్కరించుకుని భక్తులు రాక దృష్టిలో పెట్టుకుని అధికార యంత్రాంగం తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.శుక్రవారం తెల్లవారు జామున వైకుంఠ ద్వార దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే సూచనలు కనపడుతున్నాయి. అందుకు తగ్గ ఏర్పాటు చేయాలి. తెల్లవారితే శనివారం భక్తులు రాక దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజా ప్రతినిధులు,వారి వెంట వచ్చే వారు దర్శనం కొరకు తెచ్చే ఒత్తిడిలు దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు పరిరక్షించాలని కోరుతున్నాము అని తెలియజేశారు.

కొత్తపేట ప్రభల ఉత్సవాన్ని సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలి

కొత్తపేట ఆర్డిఓ పి. శ్రీకర్ డిఎస్పి వై.గోవిందరావు

కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్: సంక్రాంతి ప్రభల ఉత్సవాలు సజీవుగా జరిగేందుకు అందరూ సహకరించాలని కొత్తపేట ఆర్డిఓ పి శ్రీకర్ డిఎస్పి గోవిందరావు కోరారు. కొత్తపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశం ఆర్డిఓ పి శ్రీకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ప్రబల ఉత్సవ కమిటీ గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీలు చెందిన నాయకులు హాజరయ్యారు. ప్రతిష్ట కలిగిన కొత్తపేట ప్రభల ఉత్సవాన్ని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జరిగేందుకుగాను అందరూ సహకరించాలని కోరుతూ సలహాలు సూచనలు తెలియజేయవలసినదిగా ఆర్డిఓ డిఎస్పి కోరారు. ఆరోజున ట్రాఫిక్‌ను క్రమబద్ధకరించేందుకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. సమావేశానికి విచ్చేసిన ప్రతినిధులు చెప్పిన ముఖ్యమైన సలహాలను సూచనలను అమలుపరిచేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. సాంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని కొనసాగించేందుకు మీతో పాటు అధికారులు కృషి చేస్తారని అని తెలియజేశారు. మద్యం సేవించి, అతి ఉత్సాహంతో వంద మందిలో ఒకరిద్దరూ అల్లరి మూకలు హద్దులు దాటి ప్రవర్తించిన అవాంఛనీయ సంఘటనలు

చోటు చేసుకుంటాయని అటు వంటివి జరగకుండా పోలీసులతో పాటు కమిటీ వారు కూడా సహకరించవల సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మార్వో ఎట్కి.రాంబాబు, ఎండిఓ నరేష్ కుమార్ రావులపాలెం రూరల్ సీ.ఐ సి.హెచ్ విద్యాసాగర్ కొత్తపేట ఎస్సై జి. సురేందర్, పంచాయతీ కార్యదర్శి డి.వెంకటేశ్వర రావు ప్రభల ఉత్సవ కమిటీ పెద్దలు ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల చెందిన నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి పునాది

మంత్రి సుభాష్

రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్: తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటామని, కార్యకర్తలే పార్టీ పునాదులని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం రూరల్ మండల నాయకులు, కార్యకర్తల సమావేశం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు.స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నీతి,నిబద్ధతకు మారుపేరని,పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఇస్తామని అన్నారు.కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లు కృషి చేస్తున్నారన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసి, రానున్న స్థానిక సంస్థల్లో మరోసారి ఐక్యతను చాటి చెప్పాలన్నారు. రామచంద్రపురం రూరల్ మండలాన్ని రూ.16 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు.ప్రతి వార్డు నుంచి కార్యకర్తలను గుర్తించి కమిటీలు ఏర్పాటు చేస్తామని,వారి ద్వారా నేరుగా తన దృష్టికి సమస్యలు తీసుకొస్తే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రూరల్ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్రాంతి సందర్భంగా పియదర్శినీ బాలవిహార్‌లో మెగా బొమ్మల కొలువు

కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్: సంక్రాంతి సందర్భంగా పియదర్శినీ బాల విహార్‌లో ఏర్పాటు చేసిన మెగా బొమ్మల కొలువును స్థానిక శాసన సభ్యులు బండారు సత్యానందరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రియదర్శినీ బాల విహార్ వ్యవస్థాపకులు దివంగత అద్దంకి కేశవరావు విగ్రహానికి పూల మాలవేసి

అంజలి ఘటించారు. తదుపరి జ్యోతి ప్రజ్వలనంతో దైవారాధన చేసారు. తెలుగు వారి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ఇంత పెద్ద బొమ్మల కొలువును ఏర్పాటు చేసిన కరస్పాండెంట్ అద్దంకి బుద్ధచంద్రదేవ్ కుటుంబ సభ్యులను, బొమ్మల కొలువు విశిష్టతను వివరించిన చిన్నారులు అనురాగ్, గ్రేసీలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. చిన్నారులందరు తెలుగుతనం ఉట్టి పడేలా సంప్రదాయ దుస్తులలో హాజరయ్యారు. ఈ బొమ్మల కొలువును మరో మూడురోజులు అందరి సందర్శనార్థం ఉంచుతామని ప్రియదర్శినీ బాలవిహార్ అకడమిక్ డైరెక్టర్ అద్దంకి సాహిత్య అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మీ భాస్కరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీనివాసు,ముత్యాల బాబ్జీ, విళ్ళ మారుతీ ప్రసాద్, దేవపాటి వెంకటేశ్వరరావు, కాసా విద్యా సాగర్,చోడపనీడి భాస్కరరావు, కోట్ల విశ్వేశ్వరరావు,బండారు వీరన్న కాపు, చిలమర్తి శ్రీనివాసు, ఎలిశెట్టి ప్రభాకరరావు, తమ్మన సాయి ప్రసాద్, ముద్రగడ ఫణి, అన్యం మునీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ జిల్లా వైకాపా ఆర్టీఐ అధ్యక్షుడుగా గౌతు స్వామి

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైటు టు ఇన్ఫర్మేషన్ ఏక్ట్ (ఆర్.టి.ఐ.) కాకినాడ జిల్లా విభాగం అధ్యక్షుడుగా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి ఈశ్వర్ స్టీల్స్ యజమాని గౌతు సత్యనారాయణ (స్వామి) నియమితులు అయ్యారు. ఈ మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ అధిష్టానం ధృవీకరించింది. జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడికి చెందిన కాపు ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, ఆయన కుమారుడు, ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముద్రగడ గిరి, గౌతు సత్యనారాయణ కలిసి తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసారు. వీరితో కొద్ది సేపు జగన్ మోహన్ రెడ్డి ఇష్టా గోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు తాజాగా అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్న జగన్ పార్టీలోని వివిధ స్థాయిల పదవులను భర్తీ చేస్తూ వస్తున్న క్రమంలో గౌతు సత్యనారాయణకు కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని కట్టబెట్టిన జగన్ తనను కలిసిన ఈ నాయకుల బృందాన్ని అభినందించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పద్మనాభంకు సుమారు 20 ఏళ్ళుగా స్వామి ఆత్మీయ అనుచరుడిగా కొనసాగుతూ, పద్మనాభం నిర్వహిస్తున్న పలు ఉద్యమాల్లో చేదోడు వాదోడుగా ఉంటూ చురుకుగా పాల్గొంటున్నారు. గౌతు సత్య



నారాయణ న్యాయ విద్యను చదువుకున్న వాడు కావడం, ఆపై ముద్రగడ సిఫారసు దండిగా ఉండడంతో స్వామికి ప్రస్తుతం పార్టీ ఆర్టీఐ అధ్యక్ష పదవి లభించింది. 1990 నుంచి పర్వత సుబ్బారావు అభిమానిగా ఉంటూ 1994లో సుబ్బారావు ఎమ్మెల్యేగా తొలి సారిగా విజయం సాధించిన సందర్భంగా గౌతు సత్యనారాయణ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. పర్వత సుబ్బారావు ముఖ్య అనుచరుడిగా మంచి పేరును స్వామి సంపాదించు కున్నారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు ఆయన ఆశీస్సులతో 2004 ప్రత్తిపాడు శాసనసభ ఎన్నికల్లో తొలి సారిగా ఎమ్మెల్యేగా వరుపుల సుబ్బారావు విజయం సాధించిన సందర్భంలో ఆయన ఆశీస్సులతో ది కిర్లంపూడి మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టరుగా గౌతు సత్యనారాయణ నియమితులు అయ్యారు. ఆ పదవిలో వివిధ రైతు సేవలను అందించారు. ఆ తర్వాత 2005 సంవత్సరం నుంచి రమారమి 20 ఏళ్ళుగా ముద్రగడ పద్మనాభం అనుచరుడిగా గౌతు సత్యనారాయణ కొనసాగుతూ వస్తుండటంతో ముద్రగడ ఆశీస్సులతో ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ఏక్ట్ (ఆర్.టి.ఐ) కాకినాడ జిల్లా విభాగం అధ్యక్షుని పదవి కాస్తా స్వామిని అలంకరించింది. ఈ సందర్భంగా స్వామికి కాకినాడ జిల్లా నలు మూలల నుండి అభినందనలు వెల్లువెత్తు తున్నాయి.

కళ్ళజోళ్ళు, బట్టలు, ఉపకార వేతనాలు పంపిణి

కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ లయన్స్ క్లబ్ హాలులో రెడ్ కాన్వెంట్ ట్రస్ట్ ద్వారా గురువారం ఎంపిక చేయబడిన 90 మంది పేదలకు ఉచితంగా కళ్ళజోళ్ళు, బట్టలు, ఇంటర్ చదువుతున్న సిహెచ్ రేష్మకు 15వేల ఉపకార వేతనాన్ని రెడ్ కాన్వెంట్ పూర్వ విద్యార్థిని, రిటైర్డ్ ఎస్బిఐ చీఫ్ అసోసియేట్ టి వెంకటలక్ష్మి చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ ట్రస్ట్స్ ద్వారా 1500 వుంది పేదలకు కళ్ళజోళ్ళు, 28 మంది విద్యార్థులకు 6 లక్షల రూపాయలు ఉపకార వేతనాలు, అనేక సేవా కార్యక్రమాలు రెడ్ కాన్వెంట్ పూర్వవిద్యార్థులు అందరం కలిసి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఎన్ కళ్యాణ్, రెడ్డం రమణమూర్తి, పి దేవిక, పి ప్రభాకర్, పి సుజాత తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో ప్రాణాలు కోల్పోయిన వారిని పరామర్శించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం

కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ : జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నిన్నటి రోజున తిరుమల, తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించి, అనంతరం గాయపడి క్షత గాత్రులను స్విమ్స్, శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాల లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారికీ మెరుగైన చికిత్స మరియు వైద్య సదుపాయాలు అందించాలని వైద్యులను కోరిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ.

శరవేగంగా దుకాణాలకు స్మార్ట్ మీటర్లు.. త్వరలో గృహాలకు..

కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : ఎపిఇపిడిసిఎల్ ఆధ్వర్యంలో ఆదానీ కాంట్రాక్ట్ కంపెనీ 40 మంది బృందాలతో శరవేగంగా కాకినాడ జిల్లాలో స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేస్తున్నారు. ఎటువంటి ఫీజులు వసూలు చేయకుండా ఇంటి ఓనర్ అద్దె దారుడు సంతకాలు ఫోన్ నంబర్లు తీసుకుని అమర్చుతున్నారు. స్మార్ట్ మీటర్లు బిగించిన తరువాత కరెంటు బిల్లులు పేపర్ వినియోగం లేకుండా సెల్ ఫోన్ కి మెసేజ్ గా పంపుతారు. స్మార్ట్ మీటర్లు బిగించిన తరువాత దుకాణ దారుల కరెంటు బిల్లులు యధా విధిగా చెల్లించే వెసులు బాటు ఇస్తున్నారు. మొదటి దశలో ప్రభుత్వ కార్యా లయాలకు రెండ వ దశలో కమర్షియల్ దుకాణాలకు మూడవ దశలో గృహాలకు స్మార్ట్ మీటర్లు అమర్చే ప్రక్రి య జరుగుతోంది. ఈ సందర్భంగా పౌర సంక్షేమ సంఘం కన్వీ నర్ సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ ట్రూ అప్ చార్జీల తరహాలో స్మార్ట్ మీటర్ల ఖర్చును విద్యుత్ వినియోగదా రుని నుండి వసూలు చేసే ప్రక్రియ భవిష్యత్తు లో చేపట్టరన్న నమ్మకం లేదన్నారు. ప్రతిస్మార్ట్ మీటర్ నిర్వహణ ఆరువేల ఖర్చవుతున్న ప్పటికీ ప్రస్తుతం వినియోగ దారుల నుండి ఎటువంటి వ్యతిరేకత రాకుండా ఉండేందుకు పాత మీటర్ల స్థానంలో స్మార్ట్ బిగింపు జరుగుతున్నదన్నారు. గృహాలకు స్మార్ట్ మీటర్ ఏర్పాటు వలన సాధారణ మధ్య తరగతి ఇబ్బంది పడే పరిస్థితి వుంటుందన్నారు. సెల్ ఫోన్‌లో పోస్ట్‌పెయిడ్ రూపాయి వున్నా ఇన్ కమింగ్ వుంటుందని స్మార్ట్‌మీటర్‌లో ఏడాది వాడకం యూనిట్ల అంచనా ప్రకారం ముందుగా డబ్బు జమ చేస్తేనే కరెంటు సరఫరా వుంటుందన్నారు. ప్రస్తుతం సామాన్య మధ్య తరగతి వినియోగదారుల వద్ద సమయానికి డబ్బు లేకుంటే ఏభై వంద రూపాయల పెనాల్టీతో పది ఇరవై రోజుల గడువులో నెల బిల్లు చెల్లించుకునే అవకాశం వుందన్నారు. స్మార్ట్ బిగించిన తరువాత ఆ అవకాశం ఉండదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు లేకుండా మానవ వనరుల వినియోగాన్ని తగ్గించడానికి చేస్తున్న సంపూర్ణ వ్యాపార ప్రక్రియగా మార్చుతున్న స్మార్ట్ స్కాం గా వుంద న్నారు. గృహాలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై ప్రభుత్వం విద్యుత్ వినియోగదారుల సమావేశాల ఏర్పాటు చేసి అభిప్రాయాలు తీసుకోవాలన్నారు.





డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసన చేపట్టిన కాంగ్రెస్ పార్టీ కన్వీనర్

ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్: ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు ప్రతి పాడు నియోజకవర్గము ఏలేశ్వరం నగర పంచా యతీలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీరుకొండ సత్యనా రాయణ ఆధ్వర్యంలో రాజ్యసభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను విమర్శించిన అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనా కార్యక్రమం చేపట్టారు. పిసిసి అధ్యక్షులు మల్లిపూడి మంగపతి పల్లంరాజు డిసిసి అధ్యక్షులు మాదేపల్లి సత్యానందం ఆదేశానుసారం ఏలేశ్వరం నగర పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నీరుకొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో జై బాపూజీ జై భీమ్ జై సం విధన్, అంటూ నినాదాలతో నిరసన ర్యాలీ చేపట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ అంటూ నినాదాలుచేపట్టారు. అంబేద్కర్ పాదాల దగ్గర అమిత్ షా రాజీనామా పత్రాన్ని ఉంచి నిరసన తెలిపారు. ఏలేశ్వ రం నగర పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా రాజీనామా చేయాలని, లేనియెడల ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాను బర్తరఫ్ చేయాలని తీర్మానం చేపట్టామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్సీ సెల్ అధ్యక్షులు మొయ్యేటి సూర్యప్రకాశ రావు జిల్లా కాంగ్రెస్ సభ్యులు చోడిశెట్టి సత్యనారాయణ శంకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమ్మిలు జయరాజు పలువురు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు

అరుణ హాస్పిటల్ అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పిఎంపి వైద్యులు

కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్: అరుణ హాస్పిటల్ అధినేత డాక్టర్ చవ్వాకుల శేషగిరిరావు పుట్టినరోజు సంద ర్భంగా కాకినాడ జిల్లా పి.ఎం.పి వైద్యులు ఆయనను గాంధీ నగర్ అరుణ హాస్పిటల్ నందు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కేఎస్ ప్రసాద్ పి.ఎం.పి సీనియర్ నాయకులు కే ఎస్ ఎన్ బాబు కాకినాడ టౌన్ అధ్యక్షులు సిహెచ్ ఏడుకొండలు సెక్రటరీ కే శ్రీనివాసరావు కాజులూరు మండల అధ్యక్షులు జెవివి సూర్యనారాయణమూర్తి సెక్రటరీ ఆర్ వినాయక కుమార్, సీనియర్ నాయకులు కొమ్మన తాతారావు, వీరభద్రరావు, ఉదయభాస్కర్ శాస్త్రి,రామారావు, మొదలైన సభ్యులు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కెఎస్ఎన్.బాబు మాట్లా డుతూ డాక్టర్ శేషగిరిరావు మారుమూల పల్లె ప్రాంతాలలో మరియు గిరిజన ప్రాంతాలలో ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేద ప్రజలకు వైద్య సేవలు మరియు ఉచితంగా మందులు పంపిణీ చేసి, ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసే వారందరికి ఆదర్శంగా నిలిచారని, భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని. వారికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యం భగవంతుడు కలిగించాలని తెలియజేశారు.

గొంధి కొత్తపల్లిలో తాటాకిల్లు దగ్ధం

- రెండు కుటుంబాల రూ. 80,000 సొత్తు నష్టం

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఓ తాటాకుల ఇంటికి ప్రమాదవశాత్తూ నిప్పు అంటుకుని పూర్తిగా దగ్ధమై రెండు కుటుంబాలకు దాదాపు రూ.80,000ల ఆర్థిక నష్టం వాటిల్లిన విషాద ఘటన ఇది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం గొంధి కొత్తపల్లి ఎస్సి కాలనీలోని అడ్డాల నూకరాజు (70) తాటాకుల ఇంటి పై కప్పుకు గురువారం ఉదయం 11.30 గంటలకు ప్రమాద వశాత్తూ నిప్పు అంటుకుంది. ఇంట్లోని బియ్యం, నగదు, వస్త్రాలు, వివిధ గృహోపకరణాలూ పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. భార్య లేని నూకరాజు ఇద్దరు కుమారులు, ఇద్దరు కోడళ్ళు వివిధ వృత్తి పనులు నిమిత్తం తాత్కాలికంగా హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. అడ్డాల రాజబాబు నిర్మాణంలో ఉన్న తన కొత్త ఇంటి కోసం తయారు చేయించుకున్న కొంత కొత్త టేకు సామాగ్రిని తన తమ్ముడు అడ్డాల నూకరాజు ఇంటిలో దాచిపెట్టాడు. ఇది కూడా కాలి బూడిద అయింది. సంఘటన తెలుసుకున్న వీఆర్వో మసిలిపా సింహాచలం, పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి భాదితుల గృహాన్ని సందర్శించారు. గృహ దగ్ధం ఫలితంగా రూ.80,000 సొత్తు నష్టం వాటిల్లిందని వీఆర్వో మసిలిపా సింహాచలం మండల తాహసిల్దార్ ఎస్.పోతురాజుకు నివేదించారు.

సాంప్రదాయ క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన సీఐ అప్పారావు, ఎస్సై లక్ష్మీకాంతం

ఏలేశ్వరం, ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్: కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు స్థానిక గవర్నమెంట్ హైస్కూల్ ప్రాంగణంలో ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సూర్య అప్పారావు ఆధ్వర్యంలో ప్రత్తి పాడు ఎస్సై లక్ష్మీకాంతం నేతృత్వంలో గ్రామీణ సాంప్ర దాయ క్రీడాపోటీలలు రెండవ రోజు నిర్వహించారు. ఆహ్లాదకర వాతావరణంలో సాంప్రదాయ బద్దంగా జరిగిన క్రీడ పోటీల్లో ప్రథమ, ద్వితీయ,తృతీయ శ్రేణిలకు నగదు బహుమతులతో పాటు మెమెంటోలు అందజేశారు.కబడ్డీ పోటీల్లో ప్రథమ విజేతగా ప్రత్తిపాడు టీంకు 10 వేలు,ద్వితీయ టీంకు 7వేలు,తృతీయ టీంకు 5 వేలు రూపాయలతో పాటు మెమెంటోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు, ఎస్సై లక్ష్మీకాంతం చేతుల మీదుగా విజేతలకు అందజేశారు.క్రీడాపోటీలను సజావుగా నిర్వహించిన పిఈటిలకు టీ షర్టు అంద జేశారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్సైలు మాట్లాడుతూ క్రీడలు వలన మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో ప్రజలు కుటుంబ సభ్యులతో గడుపుతూసంక్రాంతి పండుగ జరుపుకోవాలని అన్నారు.ముఖ్యంగా యువత పేకాట, గుండాట, కోడిపందాలు వంటి జూదాల జోలికి వెళ్ళకుండా ఉండాలని తెలిపారు. అటువంటి అసాంఘిక కార్యక్రమా లకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన సాంప్రదాయ క్రీడా పోటీలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎస్సై లక్ష్మీకాంతం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ సందర్శన

ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు గురువారం గోకవరం గ్రామంలో ఉన్న సుబ్బారెడ్డి సాగర్ ప్రాజె క్టుని చైర్మన్ ఇళ్ల అప్పారావు ఆధ్వర్యంలో సుబ్బారెడ్డి సాగర్ ఆయకట్టు నీటిసంఘం అధ్యక్షులు, డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీ టీసీలు సందర్శించారు. ప్రాజెక్ట్‌ని సందర్శించి ప్రాజెక్ట్ యొక్క పనులను, కాలువ మరమ్మతులను జెఈ ఇబ్రహీంని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ ఇళ్ల అప్పారావు రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంటపొలాలకు నీరును అందచేయాలని అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నీటిసంఘం అధ్యక్షులు చెలంకూరి వెంకటేశ్వరావు, లంపకలోవ నీటిసంఘం అధ్యక్షులు దలే నూకరాజు, వేముల పాలెం నీటిసంఘం అధ్యక్షులు దిడ్డి సుబ్బారావు, ఉపాధ్యక్షులు దేవ రాజుబాబు, చెక్కపల్లి బూర్రయ్య,సర్పంచులు మంతిన వెంకట రమణ, వనపర్తి నాగేశ్వరావు, నాయకులు చెక్కపల్లి మందేశ్వ రావు, జువ్విన తిరుపతిరావు, లొండ లోవరాజు, నిమ్మల రాంబాబు కుండల అప్పారావు,గున్నాబత్తుల రాజుబాబు, అనిక అప్పారావు మరియు ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వీస్ ప్రొవైడర్స్ నమోదు కార్యక్రమం ఫేస్ - 1 ప్రారంభం

కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : సేవారంగంలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకుని ఉపాధి అవకాశాలను పెంచు కుంటూ ఆర్థికంగా ఎదగాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ప్రియంవద ఔత్సాహిక వృత్తిదారులకు సూచించారు. కాకినాడ నగర పాలక సంస్థ పరిధిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా "సర్వీస్ ప్రొవైడర్స్ నమోదు కార్యక్రమం ఫేస్- 1" ను గురువారం భానుగుడి పాత మీ సేవ సెంటర్లో నిర్వహించారు.

వృత్తిదారుల రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ప్రియంవద, టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. శైలజ పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ప్రియంవద మాట్లాడుతూ వడ్రంగి సేవలు, ప్లంబింగ్ సేవలు, కార్పెంటర్ సేవలు, గృహోపకరణాల రిపేరింగ్ సేవలు, బ్యూటి షియన్ సేవలు తదితర వృత్తులలో ఉన్నవారికి ప్రత్యేకంగా రూపొందించిన హెూమ్ ట్రైయాంగిల్ యాప్ ద్వారా ప్రజలకు ప్రత్యక్షంగా సేవలను అందించనున్నామని తెలిపారు. ఔత్సహిక వృత్తిదారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ,మెప్మా ద్వారా వృత్తిదారుల జీవన ఉపాధిని మెరుగుపరచి వారి ఆర్థిక స్థితిని మార్చడమే ధ్యేయంగా ఆర్పీలు పనిచేయాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిటీ మిషన్ మేనేజర్ డి. వెంకట్రాజు, సిఓలు, ఆర్.పి.లు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ కు వినియోగిస్తున్న మూడు పొక్లెయిన్లు సీజ్

- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

కడియం,విశ్వం వాయిస్ న్యూస్: బుర్రీలంక ఇసుక రిచ్ పాయింట్ వద్ద అక్రమ మైనింగ్ కు వినియోగిస్తున్న మూడు పొక్లెయిన్ లను అధికారులు సీజ్ చేశారు.కడియం మండలం వేమగిరి సమీపంలోని బుర్రీలంక గోదావరీ పరీవాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా కోసం అక్రమ మైనింగ్ చేస్తున్న నేపథ్యంలో రెవిన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులతో కూడిన టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఎన్ని హెచ్చరికలు జారీ చేసినా మారని తీరు ఇటువంటి వాటి విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందిఅని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు.

అటానమస్ కళాశాల విద్యార్థుల సమస్యలు తెలుసుకున్న ఎస్.ఎస్.ఎఫ్.



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: స్వతంత్ర స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్.ఎస్.ఎఫ్) జిల్లా నూతన కార్యవర్గం గురువారం ప్రభుత్వ కళాశాల (అటానమస్) ప్రిన్సిపల్ డాక్టర్. కె.రామచంద్రరావుని కలిసి పుష్పగుచ్చం అందచేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎస్.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుదే వంశీబాబు మాట్లాడుతూ కళాశాల విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు. రానున్న కాలంలో కళాశలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించేందుకు తమ స్టూడెంట్ ఫెడరేషన్ తరఫునుంచి అన్ని విధాలుగా సహకరిస్తామ నితెలియచేశారు.ఈకార్యక్రమంలోఎస్.ఎస్.ఎఫ్. ఉపాధ్యక్షులు జి. అమర్.కార్యదర్శి బి. వంశీ, ప్రధాన కార్యదర్శి కె.సాయికుమార్,సత్య , వెంకటేశ్వరరావు, వినయ్ కుమార్, వేమిశెట్టి సాయికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

జీతెలుగు..సంక్రాంతి సంబరాల కు వస్తున్నాం, కల్కి 2898 ఏడీ,సంక్రాంతి సంబరాలు ఫైర్ వర్సెస్ వైల్డ్ ఫైర్

- ఈ సంక్రాంతికి ప్రేక్షకుల్లో రెట్టింపు ఉత్సాహాన్ని నింపేందుకు సిద్ధం

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ : తెలుగు పండుగలు, ప్రత్యేక సందర్భాలను వినోదభరిత కార్యక్రమాలతో మరింత ప్రత్యేకంగా మార్చే జీతెలుగు ఈ సంక్రాంతికి మూడు ముచ్చటైన కార్యక్రమాలతో వినోదం పంచేందుకు సిద్ధమైంది. నూతన సంవత్సరాన్ని ప్రత్యేక కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించిన జీ తెలుగు తాజాగా కాకినాడలో విక్టరీ వెంకటేష్ అతిథిగా సంక్రాంతి సంబరాలను 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' ఈవెంట్తో వైభవంగా నిర్వహించింది.అభిమానుల కోలాహలంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని ఈ జనవరి 11, శనివారం సాయంత్రం 6 గంటలకు, పాన్ ఇండియా బిగ్గెస్ట్ బ్లాక్బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా జనవరి 12, ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు, సంక్రాంతి సంబరాలు ఫైర్ వర్సెస్ వైల్డ్ ఫైర్ ప్రత్యేక కార్యక్రమం జనవరి 13, సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుంది మీ జీ తెలుగులో కాకినాడ వేదికగా జరిగిన 'సంక్రాంతి సంబరాలకి వస్తున్నాం' కార్యక్రమంలో జీ తెలుగు తారలతో పాటు 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా నుంచి విక్టరీ వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, హీరోయిన్లు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి, సీనియర్ నటులు రాజేంద్రప్రసాద్, గౌతమి, శ్రీలక్ష్మి, శివపార్వతి, కమెడియన్ శ్రీనివాస్ రెడ్డి, నిర్మాత శిరీష్ పాల్గొని అభిమానులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. యాంకర్ రవి, అషు రెడ్డి వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన అద్భుతమైన ప్రదర్శనలు, సరదా సంభాషణలతో సందడిగా సాగింది. ఈ సంక్రాంతి సంబరాల్ని మరింత ప్రత్యేకంగా మార్చేందుకు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన మోస్ట్ అవైటెడ్ గ్లోబల్ బ్లాక్ బస్టర్ కల్కి 2898 ఏడీ సినిమాని అందిస్తోంది జీ తెలుగు. పురాణాలు, సైన్స్ ఫిక్షన్, అదిరిపోయే విజువల్స్ మేళవించిన ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె వంటి నటుల అద్భుత నటన ఈ సినిమాని ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేక్షకులను మెప్పించి బిగ్గెస్ట్ హిట్గా నిలిపింది. ఈ సినిమా చూసే ప్రేక్షకులకు జీ తెలుగు మరో అద్భుత అవకాశం కల్పిస్తోంది. వాచ్ అండ్ విన్ కాంటెస్ట్ని నిర్వహిస్తోంది జీ తెలుగు. మీరు చేయాల్సిందల్లా కల్కి సినిమా చూస్తూ టీవీ స్క్రీన్పై వచ్చే క్యూఆర్ కోడ్ని స్కాన్ చేయడం లేదా www.kalkionzeetelugu.zee5.com లో లాగిన్ అయి కల్కి గేమ్ ఆడి అదిరిపోయే బహుమతులు గెలవచ్చు. ఈ కాంటెస్ట్లో గెలిచిన మొదటి అయిదుగురు కల్కి 2 సెట్స్ సందర్శన,100 మంది కల్కి థీమ్తో అదిరిపోయే బహుమతులను అందుకోవచ్చు.ఇంకెందుకు ఆలస్యం మీరూ ఈ కాంటెస్ట్లో పాల్గొనండి! జీ తెలుగు

సంక్రాంతి సంబరాలకి కొనసాగింపుగా సంక్రాంతి సంబరాలు ఫైర్ వర్సెస్ వైల్డ్ ఫైర్ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం కానుంది. యాంకర్ రవి, వర్షణి వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు, జీ తెలుగు తారలు అత్తలు, కోడళ్లు పేరున రెండు టీమ్లుగా ఏర్పడి వినోదం పంచేందుకు పోటీపడ్డారు. బేబీ సినిమా ఫేమ్ వైష్ణవి చైతన్య, యాంకర్ ప్రదీప్ మాచిరాజు, వందేమాతరం శ్రీనివాస్,సీనియర్ హీరోయిన్ రాధ, మన్మథుడు సినిమా ఫేమ్ అన్ను, దర్శకుడు, నటుడు ఎస్.జె.సూర్య హాజరై అందరిలో మరింత ఉత్సాహం నింపారు. వినోదభరితంగా సాగిన ఈ కార్యక్రమాలను జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూడండి!

అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా పై చర్యలు తీసుకోవాలి

- రాజమండ్రిలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టి.కే ఆధ్వర్యంలో నిరసనలు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై బిజెపి నేత కేంద్రమంత్రి అమిత్ షా చేసిన సిగ్గుమాలిన వాఖ్యలు ఖండిస్తూ ఏఐసీసీ, ఏపీసిసి పిలుపు మేరకు గురువారం ఉదయం రాజమహేంద్రవరం అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ క్యాంస విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విశ్వేశ్వర రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ బిజెపి నేత కేంద్రమంత్రి అమిత్ షా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి అనుచితంగా మాట్లాడినందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి క్షమాపణలు చెప్పి కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని

డిమాండ్ చేశారు,ఈ సందర్భంగా అమిత్ షా రాజీనామా చేయాలనే అంబేద్కర్ పాదాల వద్ద వినతి పత్రాన్ని ఉంచారు.ఈ కార్యక్రమంలో పి.సి.సి. ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, పిసిసి సభ్యులు అబ్దుల్ షరీఫ్, పట్నాల శ్రీనివాస్,కోరుకొండ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ దోసపాటి సత్య ప్రసాద్, సీతానగరం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నల్ల వీర్రాజు, డాక్టర్ వడయార్, రాజానగరం అసెంబ్లీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ వడయార్, సుధాకర్, వెంకట సుబ్బారాయుడు, కిషోర్ కుమార్ జైన్, జాల నటరాజ్, దొంతుమళ్ల పెద్ద,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఏడాది తాము ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తాం

నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రంగు...రంగుల రంగవల్లులు... వెల్లివిరిసిన ఆనందాలు

ఆదిరెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు..38వవార్డ్ బుడ్డిగ బ్రదర్స్ సహకారంతో ముగ్గుల పోటీలు,

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: అందమైన రంగు రంగుల ముగ్గులతో ఆయా డివిజన్లు అందంగా దర్శనమిచ్చాయి. మహిళలు వేసిన సంక్రాంతి చుక్కల ముగ్గులు చూడ ముచ్చటగా కళ్లకు కనువింగా ఉన్నాయి.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నగరంలోని 38వ డివిజన్ లో బుడ్డిగ బ్రదర్స్ సహకారంతో ముగ్గుల పోటీలు జరిగాయి. ఆ పోటీలను ఆయా డివిజన్ల ఇన్ఛార్జ్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సదరు డివిజన్లో మహిళలు వేసిన ముగ్గులను చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా మహిళలు, యువతులను ఉత్సాహ పరచాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది తాము ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు ఈ నెల 11వ తేదీన పుష్కరాల రేవు వద్ద నిర్వహించే సంక్రాంతి సంబరాల్లో బహుమతులు అందచేస్తామన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో బుడ్డిగ రవి, బుడ్డిగ గోపాల కృష్ణ, పడాల శ్రీనివాస్,పులగం సూర్య భాస్కరం, వరలక్ష్మి, ఎస్కే బాను, సోమశేఖర్,సత్యనారాయణ, కేతా గోవింద్, బొంతు నాగ ముత్యం, రాజేష్, చంటి, వరలక్ష్మి, పాప,రమేష్, రమాదేవి స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

"భరత్ రామ్" రాజకీయ చాప్టర్ ముగిసింది

- రాజకీయంగా మాతో ఏమూలకు సరిపోడు
- మా చేతిలో రెండుసార్లు చిత్తుగా ఓడిపోయాడు
- ఏం పీకుతాడు భరత్ అని నేను ప్రవీణ్ చౌదరితో అన్నాను... దాన్ని ఎడిట్ చేసి బుచ్చయ్య చౌదరి పేరు పెట్టారు
- బెదిరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ అని దుష్ప్రచారం చేస్తున్నాడు
- ప్రవీణ్ చౌదరితో కలిసి కార్మికుల సొమ్ము పంచుకున్నాడు భరత్ రామ్
- వ్యాపార సంస్థల జోలికివెళ్ళి దెబ్బతిన్నాడు
- మా చిట్ ఫండ్స్ వ్యాపారం మరో 40 శాతం పెరిగింది
- మాపై ప్రజలకు నమ్మకం ఉంది
- మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: అధికారంలో ఉన్నప్పుడు అడ్డదిడ్డంగా వ్యవహరించిన మాజీ ఎంపీ మార్గాని భరత్ రాజకీయ చాప్టర్ ఇక క్లోజ్ అయిపోయిందని, అతను రాజకీయాలకు సరిపోడని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు.. ఆ తర్వత ఎదురు పడినా పలకరించుకునే సంస్కృతి ఏసీవై, గోరంట్ల, రౌతు, తాను పాటించామని, రాజకీయాల్లో నీతి నియమాలకు కట్టుబడి ఉండాలన్నారు. గతంలో ఏ ప్రజాప్రతినిధి చేయని విధంగా భరత్ ఎంపీగా ఉన్న సమయంలో వ్యాపారులపై పడ్డాడని మండిపడ్డారు. ఎప్పుడూ ఏదో ఒకటి కెలకాలని చూస్తాడని విమర్శించారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ 41 సంవత్సరాలుగా తాము చిట్ ఫండ్స్ సంస్థ నడుపుతున్నామన్నారు. తమపై నమ్మకంతో ఎంతోమంది చిట్స్ వేస్తున్నారున్నారు. గతంలో భరత్ తండ్రి మార్గాని నాగేశ్వరరావు కూడా తమ దగ్గర చిట్ వేశారని గుర్తు చేశారు. తాము పేమెంట్ కరెక్టుగా చేస్తామని స్పష్టం చేశారు. తమ దగ్గర చిట్ వేసి ఎంతోమంది బాగుపడ్డారన్నారు. భరత్ తమ చిట్ ఫండ్స్ మీద ఆరోపణలు చేశాడని, సిఐడి వాళ్ళు 200 మందిని విచారిస్తే అందరూ మంచిగానే చెప్పారన్నారు. ఇప్పుడు తమ చిట్ ఫండ్స్ వ్యాపారం మరో 40 శాతం పెరిగిందని ఆదిరెడ్డి అప్పారావు వివరించారు. పేపరుమిల్లు కార్మిక నాయకుడు ప్రవీణ్ చౌదరితో కలిసి కార్మికుల సొమ్ము మాజీ ఎంపీ భరత్ రామ్ పంచుకున్నాడని ఆరోపించారు. పరంపర ఉద్యోగాలు అమ్ముకుని ప్రవీణ్ చౌదరి, భరత్ వాటాలు వేసుకున్నారని, ఆ సమయంలో ఒకరోజు కోటి రూపాయలు వస్తే భరత్ కు రూ.30 లక్షలు కారులో పంపించారని కార్మికులు చెప్పినట్లు తెలిపారు. ప్రవీణ్ చౌదరి పరంపర 1, 2లో 121 ఉద్యోగాలు అమ్ముకుని దోచుకుంటే అందులో వాటాలు భరత్ కు వెళ్ళాయని ఆదిరెడ్డి ఆరోపించారు. ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో ప్రవీణ్ చౌదరి తమ జగదీశ్వరి హోటల్ కు వచ్చి మళ్ళీ టీడీపీలో చేరుతానని చెప్పాడని ఆదిరెడ్డి అప్పారావు తెలిపారు. ప్రవీణ్ చౌదరితో భరత్ ఏంపీకాడని తాను వ్యాఖ్యానిస్తే రెండురోజులు మాత్రమే ఆడి అట్టర్ ఫ్లాప్ అయిన "ఓయ్ నిన్నే" సినిమాలో నటించిన మార్గాని భరత్ ఎడిట్ చేసి బుచ్చయ్య చౌదరి ఏం.. పీకుతారని అన్నట్లుగా ఎడిట్ చేసి బెదిరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ అని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బుచ్చయ్యచౌదరికి తమకు మధ్య సత్సంబంధాలు బాగానే ఉన్నాయన్నారు. భరత్ కేరక్టర్ లేనివాడని అతని కేరక్టర్ గురించి రాజమండ్రి కోడ్కె కూస్తోందని ఎద్దేవా చేశారు. భరత్ తనతో ఏ విషయంలోనూ సరిపోడన్నారు. 2019 ఎన్నికల్లో భరత్ కు రాజమండ్రి సిటీలో 25 వేల ఓట్లు తక్కవ వచ్చాయని, 2024 ఎన్నికల్లో తమ అబ్బాయి వాసు చేతిలో 73 వేల ఓట్ల తేడాతో చిత్తుగా ఓడిపోయాడని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలో తన ఎదురుగా భరత్ కూర్చొని మీసం మెలేశాడని మొదటి రౌండ్ ఓట్ల లెక్కింపు పూర్తవగానే ఓటమి ఖాయమని లేచి బయటకు పారిపోయాడని ఎద్దేవా చేశారు. ఆదిరెడ్డి కుటుంబం మీద కాలుదువ్వితే ఖబడ్దార్ అని హెచ్చరించారు. ప్రభుత్వాసుపత్రి జనరిక్ మెడికల్ స్టోర్ నిబంధనలు మేరకు అర్బన్ నియోజకవర్గ పరిధిలోని వారికే ఇవ్వాలని కలెక్టర్, డీఆర్డీఎ అధికారులు స్పష్టం చేశారని ఆదిరెడ్డి అప్పారావు చెప్పారు. అధినేత చంద్రబాబు నాయుడు సూచనల మేరకు గోరంట్ల, తాము నియోజకవర్గాల పరిధికి కట్టుబడి పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఇందులో గోరంట్లకు తమకు ఎలాంటి మనస్పర్థలు లేవని స్పష్టం చేశారు. మార్కండేయస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ యిన్నమూరి దీపు మాట్లాడుతూ గతంలో రూ.50 లక్షలకు 45 లక్షలు ఇచ్చానని, మిగతా 5 లక్షలకు భరత్ వేధిస్తున్నాడని ప్రవీణ్ చౌదరి తనతో చెప్పాడని, దీనికి భరత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సొంత పార్టీకి చెందిన శివరామ్ సుబ్రహ్మణ్యను భరత్ అరెస్టు చేయించాడని, ఇన్ని అకృత్యాలు చేసిన భరత్... ఆదిరెడ్డి కుటుంబం మీద బురద జల్లే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదన్నారు. రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు దొండపాటి సత్యం బాబు మాట్లా డుతూ గతంలో ఏ రాజకీయ నాయకుడు భరత్ మాదిరి వ్యాపారుల పొట్టకొట్టలేదని, అందుకే భరత్ ఆదిరెడ్డి కుటుంబం చేతిలో రెండుసార్లు చిత్తుగా ఓడిపోయాడని అన్నారు. చాంబర్ అధ్యక్షుడు తవ్వా రాజా మాట్లాడుతూ ఆదిరెడ్డి కుటుంబం గురించి మాట్లాడే అర్హత భరత్ కు లేదన్నారు. అతను ఏ వార్డులో పోటీ చేసినా కనీసం కార్పొరేటర్ గా కూడా గెలవలేడన్నారు. విలేకరుల సమావేశంలో ఇన్నీసుపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ కోళ్ళ బాబు, జాంపేట కో ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ రొబ్బి శేఖర్, ఆర్యాపురం బ్యాంకు వైస్ చైర్మన్ పోలాకి పరమేష్, డైరెక్టర్లు బుడ్డిగ రవి, పిల్లి శ్యామ్, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడ్డిగ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా బివిఎం స్కూల్లో సంక్రాంతి సంబరాలు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: బివిఎం స్కూల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. రాజమండ్రి స్థానిక లలితానగర్ లోని బివిఎం స్కూల్లో విద్యార్థిని విద్యార్థుల్లో సంక్రాంతి వేడుకలను గురువారం అట్టహాసంగా జరుపుకున్నారు. సాంప్రదాయ దుస్తులతో,రంగు రంగుల ముగ్గులతో,భోగి మంటలతో విద్యార్థిని,విద్యార్థుల్లో ఆహ్లాదంగా గడిపారు. సాంప్రదాయ దుస్తుల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు స్కూలు యాజమాన్యం తరగతులు వారీగా బహుమతి ప్రధానం చేశారు.ప్రతి సంవత్సరంలానే ఈ సంవత్సరం కూడా బివిఎం స్కూల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించినందుకు తమకు ఎంతో ఆనందకరంగా ఉందని స్కూలు యాజమాన్యం, కమిటీ మెంబర్స్, హెడ్ మాస్టర్ ఎంవి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ ఎం.వి శ్రీనివాస్, సూపరింటెంట్ వెంకట్ రాజు, వైస్ ప్రెసిడెంట్ సాయికుమార్, రాజశేఖర్,

- సాంప్రదాయ దుస్తులతో, రంగు రంగుల ముగ్గులతో,భోగి మంటలు

స్కూల్ సెక్రటరీ చింతల కృష్ణ జి, ప్రెసిడెంట్ ఆర్ఎస్ఎన్ మూర్తి, విద్యార్థులు, ఉపా ధ్యాయులు, స్కూలు సిబ్బంది, యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ కు ఆంధ్రులే కారం పూస్తారు

పవన్ కళ్యాణ్ ది రాజకీయ పార్టీనా ! అద్దె పార్టి నా ! మేడా శ్రీనివాస్, ప్రశ్నల వర్షం,

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: తిరుపతి తిరుపతి దేవస్థానంలో తొక్కిసలాట ఘటనకు భాద్యులుగా టి టి డి చైర్మన్ రాజీనామా చేయాలి. ఈ.వో ను సెస్పెండ్ చేయాలి.ఈ వో పై చట్టపరమైన చర్యలకు ఆదేశించాలి. ప్రధాని మోడీ ని స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేయొద్దని చంద్రబాబు కూటమి అడిగారా ! అలాంటి సాహసం చేయకపోవటానికి కారణం ఏమిటి ! ప్రత్యేక హోదా, విభజన హామీల కోసం అడిగారా ! రైల్వే డివిజన్ ను ఒరిస్సా కు తరలిస్తు జోన్ ను ప్రకటించి మోసం చేయటంపై చంద్రబాబు కుటమి ప్రధాని మోడీని అడిగారా ! ప్రధానితో రోడ్ షో ఎవరి కోసం, ఎందు కోసం ,విశాఖపట్నం మోడీ ఎందు కొచ్చినట్టు, ఆంధ్రులకు జరిగిన మేలు ఏమిటో చెప్పగలరా ! ఈ మాత్రం కార్పొరేట్ సందేశ ప్రకటన ఢిల్లీ నుండే ప్రధాని చెప్పొచ్చును,అందుకు విశాఖపట్నం వచ్చి ఆంధ్రులను మోసగించటం ఎందుకు..? పవన్ కళ్యాణ్ పదే పదే చెప్పుకునే మాట పౌరుషం కోసం ఆంధ్ర ఎంపి లు కారం పుసుకోవాలని కదా ! ఆ కారం పవన్ కళ్యాణ్ పూసుకోవటమే ఉత్తమం. కనీసం ఆంధ్ర పౌరుషం వంటపడుతుంది . ప్రధాని మోడీ కి చంద్రబాబు కూటమి బానిసలం అంటు విశాఖపట్నం సాక్షిగా

నిరూపించుకోవటానికి విశాఖ వేదిక సాక్ష్యంగా నిలిచింది . ప్రధాని రాకకు కార్పొరేట్స్ శక్తుల ఆంతర్యం వేరు..సభ లక్ష్యం వేరు అన్నట్టు వుంది. పవన్ కళ్యాణ్ కు కారం పూసే భాద్యత ముందు ముందు ఆంధ్రులే తీసుకుంటారేమో ! ఆంధ్రప్రదేశ్ కు ప్రధాని చేసిన అన్యాయం, మోసం పై కార్పొరేట్ మీడియా వార్తలు రాయకుండా ఆంధ్ర కు వెలుగులు అంటు వార్తలు రాయటం జర్నలిజం అనిపిం చుకుంటుందా ! పవన్ కళ్యాణ్ ది రాజకీయ పార్టీనా ,అద్దెకు పార్టీనా అనే సంధిగ్ధం ఆంధ్రులను వెంటాడుతున్న ప్రశ్న..అని మేడా శ్రీనివాస్ విమర్శించారు.

నెహ్రూనగర్ నగర టీడీపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, కుడుపూడి సత్తిబాబు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: నగరంలోని మూడవవార్డు నెహ్రూ నగర్ లో నగర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు అంగరంగ

వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజమండ్రి నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు

ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నగరంలోని సుమారు 200 మంది మహిళలు పాల్గొని సందడిగా ముగ్గులను వేసి తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సాంస్కృతిక విలువలను ప్రోత్సహిస్తాయని నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు.

అనంతరం న్యాయ నిర్ణేతలు ద్వారా పార్వతి సుందరీ, మీసాల నాగమణి, లక్ష్మి నాయుడు మేటి ముగ్గులను ఎంపిక చేసి విజేతలను ప్రకటించగా మొదటి విజేతకు సోపా, రెండవ విజేతకు బీరువా, మూడవ విజేతకు డ్రెస్సింగ్ టేబుల్ మరియు పాల్గొన్న 200 మందికి వాటర్ ప్లాస్కులను కన్సలేషన్ బహుమతులుగా కుడుపూడి సత్తిబాబు ప్రదానం చేశారు. అలాగే న్యాయ నిర్ణేతలకు వెండి గిన్నెలు, కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేసిన ఆర్పీలకు వెండి నాణేలు బహుకరించి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు, వార్డు ఇన్చార్జ్ బొమ్మనమైన శ్రీనివాసు,యూనిట్ ఇంచార్జ్ జక్కంపూడి అర్జున్, మాలే విజయలక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంకు ఖాతాదారుల ఆందోళన

అరకులోయ, విశ్వం వాయిస్ న్యూస్ : అరకులోయ స్టేట్ బ్యాంకులో సిబ్బంది లేక గత మూడు రోజుల నుండి సేవలు అందక పోవడంతో ఖాతాదారులు తీవ్ర ఇక్కట్లు పడు తున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి కె రామారావు అన్నారు. బుధవారం అరకులోయ స్టేట్ బ్యాంక్ వద్ద బ్యాంక్ ఖాతాదారులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్యాంకులో పూర్తిస్థాయిలో సిబ్బంది లేక కేవైసీ, ఫోన్ నెంబర్ లింక్, జీరో అకౌంట్, ఇన్‌యాక్టివ్ అకౌంట్లు తదితర సేవలు అందించే సిబ్బంది లేక వినియోగదారులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నట్లు తెలిపారు. మూడు రోజులుగా వినియోగదారులు తమ వ్యవసాయ కూలీ పనులను విడిచిపెట్టి బ్యాంకు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

పార్వతీపురం, విశ్వం వాయిస్ న్యూస్ : తమపై రాజకీయ వేధింపులకు పాల్పడుతున్న రాజకీయ నాయకుడితో పాటు అధికారుల నుంచి ఉద్యోగ భద్రత కల్పించాలని పట్టణంలో కొత్తవలసలో మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులు కొండేటి రాధ, రెడ్డి హేమ, అగ్గాల స్వాతి, బొండపల్లి సుశీలమ్మ, అదే పాఠశాలలో ఆయాగా పనిచేస్తున్న ఇల్లా జ్యోతి కోరారు. ఈ మేరకు స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి గురువారం వారు సిపిఎం నాయకులు వి.ఇందిర, బంకులు సూరిబాబుతో కలిసి జిల్లా విద్యాశాఖ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని కొత్తవలసలో విజయరామరాజు కాలనీ గల మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహకులుగా గత మూడేళ్ల నుంచి సక్రమంగా విధులు నిర్వహిస్తున్న తమపై ఐదో వార్డు టిడిపి కౌన్సిలర్ భర్త కోలా మధు తమను విధుల నుంచి తప్పించే భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో తమను విధుల నుంచి ఆగిపోమ్మని చెబుతున్నారని అన్నారు.

కూనవరం నవజాతి శిశుకేంద్రం లో

శిశువు కు 45 రోజుల వైద్య సేవలు

కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా కోనవరం మండలం కేంద్రంలోని సిహెచ్ సి గత 45 రోజుల నుంచి వైద్య సేవలను అందిస్తున్న చిన్నారి పూర్తిగా కోలు కోవడంతో డిశ్చార్జ్ చేసిన వైద్యులు మాట్లాడుతూ పుట్టిన ఆ శిశువు కేవల ఒక కేజీ బరువు మాత్రమే ఉండడం తో పాటు అనారోగ్య సమస్యలు ఉండ డంతో ఆ శిశువుకు సుమారు 45 రోజుల పాటు వైద్య సేవలు అందించడంతో బరువు పెరగడం తో పాటు పూర్తి ఆరోగ్యం గా ఉండడంతో కూనవరం వైద్యశాల నుండి ఆ శిశువును గురువారం డిశ్చార్జ్ చేయడం జరిగింది అని తెలిపారు. కూనవరం మండలం నరసింగపేట గ్రామానికి చెందిన బొగ్గా ఆంజిత్, అనిత దంపతులకు నవంబర్ 16న చింతూరు ఏరియా ఆసుపత్రిలో ఆడ బిడ్డ పుట్టింది. అయితే ఆ బిడ్డ పుట్టినప్పుడు కేవలం 1కేజీ బరువు మాత్రమే ఉండడమే కాకుండా అనా రోగ్య సమస్య తో ఉంది. అంతేకాకుండా రోజులు పెరుగుతున్న కొద్ది ఆరోగ్యం ఇంకా క్షీణి స్తుండదతో తల్లి దండ్రులు కూనవరం మండలం కోతులగుట్ట వద్ద ఉన్న చిన్న పిల్లల నవజాతి శిశు కేంద్రానికి (ఎస్. ఎన్. సీ. యూ) తీసుకురావడం జరిగింది. ఎస్. ఎన్. సీ. యూ పిల్లల వైద్యురాలు డా. ప్రజ్వల ఆ బిడ్డ ను పరిశీలించి పూర్తి స్థాయిలో బిడ్డ కొల్కొనాలంటే హాస్పిటల్ లో ఉండాలని తల్లిదండ్రులకు సూచిం చారు. నవంబర్ 26న ఆ బిడ్డను అడ్మిట్ చేయడం జరిగింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. మహేష్ బాబు నేతృత్వంలో ఎస్. ఎన్. సీ. యూ పిల్లల వైద్యురాలు డా. ప్రజ్వల ఎస్. ఎన్ సీ యూ సిబ్బంది సుమారు 45 రోజులు వైద్య సేవలు అందించారు. దీంతో పుట్టినప్పుడు కేజీ బరువు ఉన్న ఆ శిశువు 45రోజుల తరువాత 2కేజీ లు పెరగడంతో పాటు పూర్తి ఆరోగ్యంగా ఉండడడంతో గురువారం అబిడ్డను డిశ్చార్జ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె మహేష్ బాబు మాట్లాడుతూ అతి తక్కువ బరువుతో పుట్టినరోజు బిడ్డ కు కూనవరం ఎస్ ఎన్ సీ యూ యూనిట్ లో మెరుగైన వైద్య సేవలు అందిచడం జరిగిందని తెలిపారు. బిడ్డ పూర్తిగా కోలుకోవడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం గా ఉండడంతో డిశ్చార్జ్ చేశామన్నారు. ఈ బిడ్డకు ప్రతీ రోజు ఎంతో కష్టపడి వైద్య సేవలు అందించిన వైద్యులకు సిబ్బంది ని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రంలో ఎస్ ఎన్ సీ యూ సిబ్బంది కె ఇందు, సాయమ్మ, దుర్గ, మౌనిక, శ్రీవల్లి, డీఈవో సత్యపావని, భద్రకేళి తదితరులు పాల్గొన్నారు.

- స్థానిక ఎంపీపీ నిధుల సహకారంతో

గన్నవరంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ : మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో నూతన సీసీ రోడ్డుకు గురువారం స్థానిక సర్పంచ్ గడ్డం భద్రమ్మ , ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ , ఎంపీటీసీ కంటె రాజు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. గ్రామంలోని స్థానిక రైటర్ రామారావు , ములిశెట్టి వారి వీధి , వసంతాల వారి వీధులను కలుపుతూ ఎంపిపి నిధుల ద్వారా సిసి రోడ్డు మంజూరు చేయడంతో గ్రామపంచాయితీ వారికి ధన్యవాదాలు తెలుపుతూ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ మాట్లాడుతూ పంచాయితీ పరిధిలోని మిగతా అన్నీ కాలనీలకు రోడ్లు, డ్రైనేజీ కోసం ప్రణాళికలు పంపామని, మంజూరు కాగానే త్వరలోనే పనులు ప్రారంబిస్తామన్నారు. గ్రామపం చాయతీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ ఎర్రయ్య, సచివాలయం సిబ్బంది, స్థానిక నాయకులు వల్లభనేని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

పాడేరు, విశ్వం వాయిస్ న్యూస్ : గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ ఆదేశించారు. ప్రతీ పాఠశాలలో ఒకే ప్రామాణికా విధానాన్ని అమలు చేయాలని చెప్పారు. పది విద్యార్థుల వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక పక్కాగా అమలు చేయాలని స్పష్టమై ఆదేశాలు జారీ చేసారు. సహాయ గిరిజన సంక్షేమాధికారులు, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్‌తో ఐటిడిఏ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జారీ చేసిన ఫార్మాట్‌లో ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతీ నెలా నివేదికలు సమర్పించాలని స్పష్టం చేసారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు ఉంటే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిక్ రూంలో ఉంచాలను సూ చించారు. అత్యవసరమైతే వెంటనే అసుపత్రికి తరలించి తలిదండ్రులకు, ఎటిడబ్ల్యూఓలకు సమా చారం అందించాలని చెప్పారు. విద్యార్థుల తలిదండ్రులకు, గార్డియన్లకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. గుర్తింపు కార్డు కలిగిన వారితో విద్యార్థులను బయటకు పంపించాలని చెప్పారు. ఆశ్రమ పాఠశాలల్లో విధిగా మూమెంట్ రిజిష్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే తల్లిదండ్రులను, గార్డియ న్లను అనుమతించాలన్నారు. అపరిచిత వ్యక్తులతో విద్యార్థులను బయటకు పంపిం చకూడన్నారు. పది విద్యార్థుల వందరోజుల కార్యాచరణ ప్రణాళికను, స్టడీ మెటీరియల్‌ను విడుదల చేసారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల స్టడీ అవర్ నిర్వహించాలని చెప్పారు. వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక దష్టి పెట్టి విద్యా సామర్థ్యాలు మెరుగు పరచాలని పేర్కొన్నారు. విద్యార్థులు గంజాయి వినియోగిస్తే తగిన చర్యలు చేపట్టి కౌన్సిలింగ్ ఇప్పించాలని, తల్లిదండ్రులకు సమా చారం అందించాలని ఆదేశించారు. మార్గదర్శిని కార్యక్రమం అమలు చేయాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలనపై కఠిన చర్యలు చేపట్టిందన్నారు. పాఠశాలలు, మండల స్థాయి, ఐటిడిఏ స్థాయిలో గంజాయి నిర్మూలనపై కమిటీలు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. గంజాయి పండించినా తరలించినా, వినియోగించినా వెంటనే 1972 కాల్ సెంటర్కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచా లకులు ఎల్.రజని, డిఇ ఓ పి. బ్రహ్మాజీరావు, 11 మండలాల ఎటిడబ్ల్యూఓలు, ఆశ్ర మ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

మహిళ చట్టాలను పటిష్టంగా

అమలు చేయాలి రక్షణ కల్పించాలి

చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్: మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు,అగహిత్యాలు, పెరిగిపోతున్నాయని చట్టాలు ఉన్నా అమలు శూన్యంగా ఉందని మహిళా రక్షణ చట్టాలను పటిష్టంగా అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాలని ఐద్వా మహిళా సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మల్లం సుబ్బమ్మ, మురం రంగమ్మ, డిమాండ్ చేశారు, గురువారం నాడు ఏడుగురాళ్లపల్లిలో ఐద్వా మహిళా సంఘం చింతూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి సంబరాలు వివిధ రకాల ఆటల పోటీలు, రంగోలి, మహిళా సదస్సు నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా విచ్చేసిన మహిళలకు రంగవల్లిలు, ముగ్గుల పోటీలను, తాడాట, కుర్చీ ఆట, బంతి ఆట, నిర్వహించినారు అనంతరం గెలుపొందిన మహిళలకు ప్రథమ ద్వితీయ ఉత్తమ ప్రదర్శన బహుమతులను అందించడం జరిగినది, అనంతరం జరిగిన మహిళా సదస్సులో మండల అధ్యక్ష కార్యదర్శులు మల్లం సుబ్బమ్మ, మురం రంగమ్మ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి అనాదిగా మహిళలపై దాడులు అఘాయిత్యాలు అత్యాచారాలు మాత్రం ఆగడం లేదని 90 ఏళ్ల ముసలి నుండి ఆరు నెలల పసికందు వరకు నిత్యం ఏదో ఒక ప్రదేశంలో అగత్యానికి గురవుతూనే ఉన్నారని, ఘటన జరిగిన సందర్భంలో మాత్రమే అధికారంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు,

ఐద్వా చింతూరు మండల కమిటీ

అధికారులు, నిందితులను కఠినంగా శిక్షిస్తాం నేరాలను తగ్గిస్తాం అని రక్షణకు చట్టాలను రూపొందిస్తున్నాం అని ప్రచారానికి మాత్రమే పరిమితం అవుతున్నాయని మహిళలపై జరిగే దారుణాల కారణమైన మద్యం, డ్రగ్స్, అశ్లీలతను నియంత్రించాల్సినటువంటి ప్రభుత్వం యంత్రాంగం నామ్కే వాస్తుగా మాత్రమే ఉందని చర్యలు మాత్రం శూన్యంగా ఉన్నాయని అందుకే ఈ ఘటనలు అధికం అవుతున్నాయని అన్నారు, ఎన్నికల సందర్భంగా మాత్రమే మద్యాన్ని దశలవారీగా నియంత్రిస్తాం అని ప్రకటన చేస్తున్నారు కానీ పట్టణాల నుండి గ్రామాలు మారుమూల ప్రాంతాల వరకు విచ్చలవిడిగా ఏరులై పారుతుందని నియంత్రణ లో యంత్రాంగం విఫలం అయిందని మహిళలపై దారుణాలు నియంత్రణ కోసం దిశ, నిర్భయ, పోక్స్, చట్టాలు ఉన్న అంతంత మాత్రంగానే ఉన్నాయని ఈ చట్టాలు పటిష్టంగా అమలు చేసి నియంత్రించడం మహిళలకు ఉన్నటువంటి హక్కులను రాజకీయ హక్కులను 33% రిజర్వేషన్ను పటిష్టంగా అమలు చేస్తే మహిళకు న్యాయం జరుగుతుందని, రానున్న రోజుల్లో మహిళలపై జరిగే దార్నాలపై మహిళలు ఐక్యంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా అన్నారు, ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు కుటుంబంలోని 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు ప్రతి నెల 1500 రూపాయలు అందిస్తానని ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పొదుపు మహిళలను లక్షఅధి కారులుగా తీర్చిదిద్దే కార్యక్రమం రూపొందిస్తామని ప్రకటనలకు మాత్రమే పరిమితం అయిందని ఎన్నికల హామీని ప్రభుత్వం అమలులో జాప్యం తగదని ఉచిత గ్యాస్ పథకం కూడా కొంతమందికి మాత్రమే వర్తించిందని ప్రతి మహిళకు ఉచితంగా గ్యాస్ బండ పంపిణీ చెయ్యాలని డిపాజిట్ చేశాక అనేక కారణాలతో డబ్బులు తిరిగి రాక చాలామంది మహిళలు నష్టపోయారని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో తాటికొండ జయలక్ష్మి, యు నాగమణి, మాధవి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

కొత్తగా నిర్మిస్తున్న టసర్ సిల్క్ గోడౌన్ ను సందర్శించిన

ఐటీడీఏ పీఓ ప్రత్యేక బృందం తో కలిసి సందర్శన

చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్: చింతూరు డివిజన్ నందు టసార్ సిల్క్ పంట మరియు వాటి యొక్క ప్రొడక్ట్స్ ను అభివృద్ధి చేయడానికి, టాసర్ సిల్క్ ఒక బ్రాండ్ క్రియేట్ చేసి ప్రమోట్ చేయడానికి పైడిగూడెం గ్రామం నందు పర్మినెంట్ టసర్ సిల్క్ గోడౌన్ నిర్మించటం జరుగుతుంది అని చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ తెలిపారు. ఈ గోడౌన్ లో శిక్షణ కు సంబంధించిన యంత్రాలు పెట్టడానికి సంబంధించిన పనులను, బాత్ రూమ్స్ సదుపాయాలు శిక్షణ తీసుకునే వాళ్లకు ఈ గోడౌన్ లో కల్పించాలని అని సదరు ఈఈ, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ శాఖ వారిని అదేశించడం జరిగినది. త్వరలో గోడౌన్ నిర్మాణం అయిన తర్వాత శిక్షణకు సంబంధించిన యంత్రాలు మరియు పరికరాలు తెప్పించి దారం నుండి బట్ట తయారీ నేయటం జరుగుతోంది అని పేర్కొన్నారు. ఐటిడిఏ చింతూరు నుండి మంచి నాణ్యత కల్గిన %ఘయితీ% సిల్క్ ప్రొడక్ట్స్ ను రాష్ట్రంలో ఐటిడిఏ లోగో బ్రాండ్ తో ఉత్పత్తి చేసి విధంగా

ఛత్తీస్గఢ్ టీం తో శిక్షణ ఇవ్వటం జరుగుతుంది అని చెప్పినారు. అలాగే వచ్చే సంవత్సరం నుండి తసార్ పంట ను ఈ నాలుగు మండలాల్లో విస్తరించడానికి సెరికల్చర్ శాఖ వారితో కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నారు అని పేర్కొన్నారు. అనంతరం పీఓ పైడిగూడెం టేసర్ సిల్క్ తీసే రైతులతో మాట్లాడి పైడిగుడెం నందు పర్మనెంట్ తాసర్ సిల్క్ గోడౌన్ నిర్మిస్తున్నామని అలాగే మంచి నాణ్యతతో కూడిన దారం నుండి బట్ట తయారీ నేసే శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది అని ఈ శిక్షణ అందరూ బాగా నేర్చుకొని వారి యొక్క జీవనోపాధిని మెరుగు పరుచుకోవాలి అని పేర్కొన్నారు. బట్ట నేసిన తర్వాత బట్ట ఎంబ్రాయిడరీ డిజైన్ వర్క్స్ సంబంధించిన శిక్షణ కార్యక్రమంను మొదలు పెట్టడం జరగుతుంది అన్నారు. డిజైన్ వర్క్స్ సంబంధించి నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్ , విజయవాడ వారితో ఒప్పందం కొరకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మొదట పైలట్ ప్రాజెక్ట్ కింద 40 మంది రైతులకు దారం నుండి బట్ట తయారీ తీసే శిక్షణ కార్యక్రమం అతి త్వరలో ఇవ్వటం జరుగుతుంది వివరించారు.

తదుపరి దశల వారీగా బ్యాచ్ సైజ్ కూడా పెంచి శిక్షణ ఇవ్వటం జరుగుతుంది అని చెప్పినారు. ఈ కార్యక్రమంలో పూజ వర్మ, ఛత్తీస్గఢ్ టీం లీడర్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ విజయవాడ వారు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ SDC,అసిస్టెంట్ సేరి కల్చర్ అధికారి హరికృష్ణ, ఈ ఈ మురళీ,ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్,చింతూరు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కన్నుల పండువగా తెప్పోత్సవం

- అలల ఊయలపై సీతా సమేత భద్రాద్రి రాముడు..!!
- అపురూపం రాములోరి జలవిహారం
- సీతారాముల జలవిహారం ముగ్ధ మనోహరం
- భాజా భజంత్రీల సందడి...! వేద ఘోష పరిమళాలు...!

ఎటపాక/ భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ : మిరిమిట్లు గొలిపే వెలుగు జిలుగులు...! అశేష భక్తజన సందోహం...! 'హైలెస్సో హైలెస్సా' అంటూ ఆ చూడ ముచ్చటైన జంట నదీ విహారం...! జగదభి రామ జానకి రామా అంటూ భక్తుల జయ జయ ద్వానాలు...! శ్రీరామచంద్రుడు సీతా లక్ష్మణ సమేతంగా గావించిన తెప్పోత్సవం కనులారా వీక్షించిన భక్తజనం....ఆబాల గోపాలాన్ని మైమరిపించిన తెప్పోత్సవం. దక్షిణ అయోధ్య భద్రాచలం...! భద్రాచలం మహా పుణ్యక్షేత్రం. పుణ్య తీర్థం కూడా. ముక్కోటి వేడుక తరతరాలుగా సాంప్రదాయ బద్ధంగా ఇక్కడ వైభవంగా జరుపుతారు. ఈ ఏడాది శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయన మహోత్సవాల్లో భాగంగా గురువారం సాయంకాల సంధ్యా సమయాన భద్రాచల పవిత్ర పావన గౌతమి నదీ తీరంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జలవిహారం వేడుక కనుల పండువగా , కమ ణీయంగా, రమణీయంగా ఆలయ అధికారులు నిర్వ హించారు. దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచల రామాలయంలో తొలుత వేద పండితులు ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భాజభజంత్రీల సందడి నడుమ, పల్లకిపై శ్రీ సీతారా మచంద్ర స్వామి వారిని వేంచేయింపచేసి, భక్తుల జయ జయ ద్వానాలతో ఊరేగింపుగా పవిత్ర గౌతమీనది తీరానికి తీసుకొచ్చారు. ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ర్యాంపు హంస వాహనంపై శ్రీ సీతారామచంద్రస్వామి వారిని కూర్చుండబెట్టి అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. గోదావరి నదికి హారతులు ఇచ్చారు. వేద మంత్రాలను పఠించారు. విద్యుత్ కాంతులు మిరుమిట్లు గొలుపుతుండగా, గోదారమ్మ పులకిస్తుండగా, శ్రీరామ జయరామ అంటూ భక్తులు నినదిస్తుండగా, వేదగోష పరిమళాలు వెదజల్లుతుండగా ఆ చూడ ముచ్చటైన అపురూప జంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారు జల విహారం చేసిన తీరు భక్తులను తన్మయానికి గురిచేసింది. బాణాసంచా సందడి భక్తులను అలరించింది. పవిత్ర పావన గౌతమీ నదీ తీరంలో ఐదు సార్లు హంస వాహనంపై తిరుగుతూ వైకుంఠ రాముడు భక్తులకు సాక్షాత్కరించారు. మరోవైపు రకరకాల విద్యుత్ కాంతులతో బాణాసంచా కాల్చిన తీరు భక్తులను తన్మయానికి గురిచేసింది. గోదావరి ఇసుక తిన్నలపై కూర్చొని కనులారా ఈ వేడుక తిలకించిన భక్తజన హృదయాలు ఉప్పొంగాయి. శ్రీరామ...జయ రామ అంటూ భక్తులు చేసిన జయ జయ ద్వానాలు మిన్నంటాయి. గోదావరి తీరం అంతా జనసంద్రమైంది. గోదావరి తీరం వద్ద ప్రత్యేక ఆకర్షణగా ఈసారి అధికారులు తీసుకున్న చర్యలు భక్తులను ఆకర్షించాయి. భద్రాచలంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ స్వామివారి తెప్పోత్సవ వేడుకలో... తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ ఎండి విపి గౌతమ్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ , ఎస్పీ రోహిత్ రాజ్, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ , భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్ , భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ , భద్రాచలం రామాలయం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, దేవాలయ వేద పండితులు, ఉద్యోగులు , అర్చక స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

టాప్ ప్లేస్‌కి దగ్గరలో
మీనాక్షి చౌదరి!

తెలుగు తెరపైకి శ్రీలీల, కృతి శెట్టి ఇద్దరూ కూడా రాకెట్ స్పీడ్ తో దూసుకుని వచ్చారు. ఆరంభంలో హిట్లు కొట్టిన ఈ భామలు ఇద్దరూ కూడా ఇప్పుడు ఫ్లాపులతో సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలో చాలా చిన్న సినిమాతో తన కెరియర్‌ను మొదలుపెట్టిన మీనాక్షి చౌదరి, నిదానంగా కుదురుకుంటూ ఉండటం ఇప్పుడు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. పెద్ద హీరోల జోడీగా అవకాశాలు అందుకుంటూ వెళుతుండటం విశేషం. 'గుంటూరు కారం' సినిమాలో మీనాక్షి చౌదరి పాత్ర నామమాత్రంగానే కనిపిస్తుంది. కానీ గ్లామర్ పరంగా ఆమె అందరి దృష్టిని ఆకర్షించింది ఈ సినిమాతోనే. ఇక ఇటీవల వచ్చిన 'లక్కీ భాస్కర్' సినిమా హిట్ కావడం కూడా ఆమె కెరియర్ కి హెల్ప్ అయింది. ఈ సినిమాను ఆడియన్స్ ఇంకా మరిచిపోకముందే, వెంకటేశ్ సరసన చేసిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా, ఈ పండుగకి థియేటర్లలో దిగిపోనుంది. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా పాటలు ఇప్పటికే జనంలోకి దూసుకుని వెళ్లాయి. అటు మాస్‌ను .. ఇటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను దృష్టిలో పెట్టుకుని రూపొందిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో మీనాక్షిని పాత్రకి ప్రాధాన్యత ఉన్నట్టుగా తెలుస్తోంది. సినిమా హిట్ అయితే ఆమె టాప్ పొజీషన్ కి వెళ్లడం ఖాయమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇక తెలుగులో సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న ఐశ్వర్య రాజేశ్ కూడా ఈ సినిమా హిట్ అయితే ఇక్కడ కుదురుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

బన్నీ లాంగ్ బ్రేక్..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప 2తో పాన్ ఇండియా బిగ్గెస్ట్ హిట్ అందుకున్నాడు. ఐతే ఆ సినిమా ఆ రేంజ్ సక్సెస్ అందుకున్నా కూడా అల్లు అర్జున్ అంతగా హ్యాపీగా లేడు. ఎందుకంటే పుష్ప 2 ప్రీమియర్ షో వల్ల జరిగిన ఘటన వల్ల అల్లు అర్జున్ పూర్తిగా అప్సెట్‌లో ఉన్నాడు. థియేటర్‌లో మహిళ మృతి యాక్సిడెంటల్‌గా జరిగినా దానికి ప్రధాన కారణం అంటే మాత్రం అన్ని వేళ్లు అల్లు అర్జున్ వైపే చూపిస్తున్నాయి. అందుకే ప్రభుత్వం, పోలీసులు అల్లు అర్జున్ ని ఈ విషయంలో బాగానే విచారణ జరిపారు. ఈమధ్యనే రెగ్యులర్ బెయిల్ రావడంతో కాస్త రిలాక్స్ అయ్యాడు అల్లు అర్జున్. పుష్ప 2 ప్రీమియర్స్ అంటే డిసెంబర్ 4 నుంచి బెయిల్ వచ్చే వరకు అల్లు అర్జున్ సైడ్ నుంచి చూస్తే అసలేం జరుగుతుంది అన్నది అర్థం కానట్టే అని చెప్పొచ్చు. జరిగిన పొరపాటు ఒక ప్రాణాన్ని తీసింది అన్న రెగ్రెట్ ఎప్పటికీ ఉంటుంది. కానీ దాన్ని దాటి ముందుకు వెళ్లాల్సిందే. అల్లు అర్జున్ పుష్ప 2 సాధించిన సక్సెస్ కన్నా ఈ ఇష్యూ పై తన మీద వచ్చిన అలిగేషన్స్ ఎక్కువ అని చెప్పొచ్చు. అవి అతని మీద బాగా ఎఫెక్ట్ అయ్యేలా చేశాయి. అందుకే అల్లు అర్జున్ ఒక ఆరు నెలలు ప్రపంచానికి దూరంగా ఉండాలని అనుకుంటున్నారట. అసలైతే పుష్ప 2 సక్సెస్ జోష్‌లోనే త్రివిక్రమ్ సినిమా కూడా వెంటనే మొదలు పెట్టాలని అనుకున్నారు. కానీ అల్లు అర్జున్ మాత్రం ఆరు నెలలు అసలు ఎవరికీ కనిపించకూడదని ఫిక్స్ అయ్యాడట. కంప్లీట్‌గా ఈ ఆరు నెలలు ఫ్యామిలీతోనే గడిపేలా షెడ్యూల్ చేసుకుంటున్నారట. ఆ తర్వాత వచ్చి నెక్స్ట్ సినిమా మొదలు పెడతారని తెలుస్తుంది.

బాలయ్య టైటిల్‌తో హిట్టు కొడతాడా..?

టాలీవుడ్ ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ సాలిడ్ హిట్టు కోసం చాలా కష్టపడుతున్నారు. లాస్ట్ ఇయర్ 'మనమే' మూవీతో ఆడియన్స్‌ను అలరించిన శర్వా.. బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో ఎంటర్టైన్ చేయడానికి రెడీ అవుతున్నారు. ఇందులో భాగంగా 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ప్రస్తుతానికి శర్వా-37 అనే వర్కింగ్ టైటిల్‌తో పిలవబడుతున్న ఈ మూవీ టైటిల్ & ఫస్ట్ లుక్‌ను, సంక్రాంతి స్పెషల్‌గా రిలీజ్ చేయబోతున్నారు. శర్వానంద్ 37వ సినిమాకు "నారీ నారీ నడుమ మురారి" అనే టైటిల్ ను ఫిక్స్ చేసినట్లుగా తెలుస్తోంది. ఇదే పేరుతో గతంలో నందమూరి బాలకృష్ణ సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. 1990లో ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ కుటుంబ కథా చిత్రం మంచి కమర్షియల్ సక్సెస్ సాధించింది. టైటిల్ కు తగ్గట్టుగానే ఇందులో బాలయ్య సరసన శోభన, నిరోషా వంటి ఇద్దరు హీరోయిన్లు నటించారు. ఇప్పుడు శర్వా సినిమాలోనూ సంయుక్త మీనన్, సాక్షి వైద్య వంటి ఇద్దరు భామలు నటిస్తున్నారు. అందుకే 'నారీ నారీ నడుమ మురారి' అనే పేరుని ఖరారు చేశారని అర్థమవుతోంది. ఏ సినిమా అయినా ముందుగా జనాల్లోకి వెళ్ళేది మంచి టైటిల్ తోనే. సినిమాపై ఆసక్తిని కలిగించడానికి, రెట్టింపు చేయడానికి ఆకట్టుకునే టైటిల్ ఎంతో అవసరం. రిజల్ట్ ఎలా ఉన్నా శర్వానంద్ సినిమాల టైటిల్స్ ఆడియన్స్ ను ఇట్టే అట్రాక్ట్ చేసేలా ఉంటాయి. అమ్మ చెప్పింది.

క్రీడా వాయిస్

బాక్సింగ్..
ఇక నుంచి 13 కాదు 10 మాత్రమే !

ప్రపంచ బాక్సింగ్ (డబ్ల్యూబీ) మార్గ దర్శకాల మేరకు.. కొత్త వెయిట్ కేటగిరీ (బరువులు)లను భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్ఐ) అమల్లోకి తీసుకొచ్చింది. తాజాగా ప్రారంభమైన జాతీయ ఛాంపియన్ షిప్‌లో ఈ కొత్త కేటగిరీలతోనే పోటీలను నిర్వహిస్తోంది. గతంలో ఉన్న 13 వెయిట్ కేటగిరీలను పదింటికి కుదిస్తూ ప్రపంచ బాక్సింగ్ ఇటీవల నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం ప్రారంభమైన జాతీయ పురుషుల టోర్నీలో 10 బరువు విభాగాలతో పోటీలను నిర్వహిస్తున్నారు. పురుషుల విభాగంలో 50 కేజీలు (ఫ్లై వెయిట్), 55 కేజీలు (బాంటమ్ వెయిట్), 60 కేజీలు (లైట్ వెయిట్), 65 కేజీలు (వెల్టర్ వెయిట్), 70 కేజీలు (లైట్ మిడిల్ వెయిట్), 75 కేజీలు (మిడిల్ వెయిట్), 80 కేజీలు (లైట్ హెవీ వెయిట్), 85 కేజీలు (క్రూజర్ వెయిట్), 90 కేజీలు (హెవీ వెయిట్), ప్లస్ 90 కేజీలు (సూపర్ హెవీ వెయిట్) ఈ కొత్త బరువు విభాగాల్ని నిర్ణయించారు. మహిళల విభాగంలో 48 కేజీలు, 51 కేజీలు, 54 కేజీలు, 57 కేజీలు, 60 కేజీలు, 65 కేజీలు, 70 కేజీలు, 75 కేజీలు, 80 కేజీలు, ప్లస్ 81 కేజీల విభాగాల్లో పోటీలు ఉంటాయి. కాగా, వీటిలో ఆరు... 55, 60, 65, 70, 80, 90 కేజీల విభాగాలను ఒలింపిక్ కేటగిరీలుగా పేర్కొన్నారు. ఇకపోతే అంతర్జాతీయ బాక్సింగ్ అసోసియేషన్(ఐబీఏ) గుర్తింపు కోల్పోయిన తర్వాత గత ఎప్రిల్‌లో ప్రపంచ బాక్సింగ్ కొత్తగా మొదలైంది. ఇప్పటికే 60 మంది సభ్యుల మద్దతు కూడగట్టిన ప్రపంచ బాక్సింగ్.. ఐవోసీ గుర్తింపు కోసం ఎదురు చూస్తోంది.

ఆదర్శనీయులు ప్రభుత్వ కాలేజీ ప్రధాత కృత్తివెంటి పేర్రాజు పంతులు

రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్: రామచంద్రపురం పట్టణంలోని శ్రీకృతివెంటి పేర్రాజు పంతులు వారి జయంతి వేడుకలను యోగ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తొగరుమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పేర్రాజు పంతులు వారి విగ్రహానికి యోగ వాకర్స్ పెద్దలు గొల్లపల్లి కృష్ణ పూలమాలవేసి జయంతి ఉత్సవాలను ప్రారంభిస్తూ ఆయన త్యాగాలను,ఆశయాలను ప్రతి ఒక్కరు అలవరుచు కోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి తొగరు మూర్తి మాట్లాడుతూ పేదరికం చదువుకి అడ్డు రాకూడదని 1906వ సంవత్సరంలో తన కష్టార్జితంతో, మేధస్సుతో సంపాదించిన 99 ఎకరాల భూమిని, రామచంద్రపురం పట్టణంలో విశాలమైన కళాశాలను నిర్మించి విద్యావ్యక్తికి,క్రీడల అభివృద్ధికి దానంగా ఇచ్చారు. 99 ఎకరాల భూమిలో వచ్చే ఆదాయంతో ఉద్యానవన కళాశాల, పశుసంవర్ధక కళాశాల, వ్యవసాయ కళాశాలలు పేర్రాజు పంతులు వారి ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం వారు నిర్మించి మహాదాతగా మానవులలో మహానీయుడిగా శ్రీ పేర్రాజు పంతులు వారిని నిలిపారని తొగరు మూర్తి తెలిపారు. పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో వారి కళాశాలలో చదువుకున్న డాక్టర్ చెలికాని స్టాలిన్, డాక్టర్ రామారావు క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తూ డాక్టర్‌గా సమాజ సేవ చేస్తున్నారు. స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు,మోడరన్ కళాశాలల వ్యవస్థాపకులు డాక్టర్ లయన్ జి వి రావు,ఆర్టోస్ సాఫ్ట్ డ్రింక్స్ కంపెనీ అధినేత అడ్డూరి జగన్నాథరాజు వర్మ,మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ బి.వి పట్టాభిరామ్,చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొవ్వూరి తాతారెడ్డి వంటి విశిష్టమైన వ్యక్తులు పేర్రాజు పంతులు వారి కళాశాలలో చదువుకున్న వారేనని తెలిపారు. బ్రిటిష్ కాలంలోనే స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టిన దాత పేర్రాజు పంతులు అని తెలిపారు. వారి త్యాగాలను,స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను నెరవేరుస్తూ సమాజంలో ఉన్నత లక్ష్యాల వైపుకు చేరుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు తొగరు మూర్తి పిలుపునిచ్చారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సమావేశంలో వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి పెంటపాటి అన్నవరం, అంకం శ్రీనివాస్, పామర్తి మధు, బలుసు శ్రీనివాస్ చౌదరి,శాఖా వీరన్న,వీరా శ్రీను,కూంద్రపు శ్రీనివాస్,పరసవేది బాబ్జి,మహమ్మద్ ఉన్నిసా బేగం, మహమ్మద్ షరీఫ్, అన్నంనీడి మల్లేశ్వరరావు, గుబ్బల శ్రీనివాస్, వర్ధినిడి సత్తప్ప నాయుడు, సాయిరాం,శీలం గోవిందు, చలపతి, ఎండోమెంట్స్ రవి, యోగా గురువులు విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ద్రాక్షారామ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ : ద్రాక్షరామ..దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి దేవాలయం పంచారామాలలో ఒకటిగాను,అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగాను,త్రిలింగ క్షేత్రంగాను ఎంతో ప్రసిద్ధిగాంచింది. ఈ పుణ్యక్షేత్రంలో గల సప్త గోదావరికి ఈశాన్య భాగంలో గల కైలాస భూమి (స్మశాన వాటిక) ప్రక్కన,50 సంవత్సరాలు పైబడి ఉన్న డంపింగ్ యార్డ్ సమస్య వలన ద్రాక్షారామ పరిసర ప్రాంత గ్రామ ప్రజలు, వివిధ ప్రదేశాల నుండి, రాష్ట్రాల నుండి వచ్చు భక్తులకు చాలా అసౌకర్యం గా ఉండేది. ఈ డంపింగ్ యార్డ్ సమస్యను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకువెళ్లగా ఈ సమస్యపై ప్రత్యేకంగా ఆర్డిఓ సుధాసాగర్ ఈ బాధ్యతలను అప్పగించి వారి ద్వారా కలెక్టర్‌కి నివేదికలను పంపించి ద్రాక్షారామంలో ఆదివారపు పేట వెళ్ళు దారిలో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని డంపింగ్ యార్డ్ కు కేటాయింపు జరిగింది. ఐదు దశాబ్దాలుగా ద్రాక్షారామ గ్రామానికి డంపింగ్ (చెత్త)ప్రధాన సమస్య అని తెలిసి కూడా గతంలో ఏ నాయకులు ఈ సమస్యను పరిష్కరించలేదు. కానీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోనే డంపింగ్ యార్డ్ సమస్యను త్వరితగతిగా పూర్తి చేయుట పట్ల గ్రామ ప్రజలు, దేవాలయానికి వచ్చు భక్తులు తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తూ మంత్రివర్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ ప్రశంసిస్తూ కృతజ్ఞతలు, అభినందనలను తెలియజేస్తున్నారు. దేవాలయ సమస్యలను మరియు రోడ్లను,డ్రైనేజీ సమస్యలను సుభాష్ దృష్టికి తీసుకెళ్లగా గెలిచిన వెంటనే ఈ సమస్యలను పరిష్కరిస్తానని వారు అందరికీ హామీ ఇచ్చి ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రథమ మహిళగా నా గ్రామ ప్రజల అందరి తరపున మరియు పాలకవర్గం ఎంపీటీసీల తరపున మంత్రి సుభాష్ ప్రత్యేక ధన్యవాదాలు. సర్పంచ్ ద్రాక్షారామం, కొత్తపల్లి అరుణ.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
కెరీర్ వాయిస్
క్రీడా వాయిస్
హెల్త్ వాయిస్
కిడ్స్ వాయిస్
కిసాన్ వాయిస్
సక్సెస్ వాయిస్
తీర్పు వాయిస్
వనిత వాయిస్
విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com